నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
అన్నమయ్య




శుక్రవారం | 13 ఫిబ్రవరి 2026
పేజీలు 8



# ఆన్‌లైన్ కబ్జా



* పంచాయతీ సిస్టమ్‌తో పన్ను రికార్డుల తారుమారు?
* సెక్రటరీ అధికారిక లాగిన్ ను దుర్వినియోగం చేసిన సర్పంచ్
* ఊర్లో లేని వ్యక్తి ఇంటి పన్ను తన పేరిట మార్పు
* డిజిటల్ వ్యవస్థకే అప్రతిష్ట
* పథకం ప్రకారమే చేశారంటున్నా బాధితుడు,,

గ్రామ పాలనలో సంచలనం రేపే ఘటన ఒంటిమిట్ట మండలం కొండ మాచుపల్లి పంచాయతీ లో వెలుగులోకి వచ్చింది. పంచాయతీ సర్పంచ్ సెక్రటరీ అధికారిక లాగిన్‌ను ఉపయోగించి, ఊర్లో లేని ఒక కుటుంబానికి చెందిన ఇంటి పన్ను రికార్డులను తన పేరిట మార్చుకున్నాడన్న ఆరోపణలు గ్రామంలో దుమారం రేపాయి. డిజిటల్ సిస్టమ్‌ను దుర్వినియోగం చేసుకుని జరిగిన ఈ మార్పుపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇది సాధారణ సాంకేతిక తప్పిదమా? లేక అధికార దుర్వినియోగంతో చేసిన పక్కా ప్రణాళికా? అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. రికార్డుల తారుమారుపై ఉన్నతాధికారుల దృష్టి సారించాలన్న డిమాండ్ పెరుగుతోంది.

**కడప జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** సర్పంచ్ అంటే గ్రామానికి ప్రథమ పౌరుడు అనే విషయం అందరికీ తెలిసిందే. అయితే ఒంటిమిట్ట మండలంలో కొండ మాచుపల్లి సర్పంచ్ మాత్రం నేను గ్రామానికే కాదు ఆ పంచాయతీలో ఉన్న ప్రజల ఆస్తికి కూడా నేనే ప్రథమ పౌరుడిని, కాబట్టి ప్రజల ఆస్తులు కూడా నా పేరు మీదే ఉండాలి అనే విధంగా వ్యవహరిస్తూ ఏకంగా ఎవరైనా ఊర్లో లేకపోతే వారి ఆస్తులకు సంబంధించి పన్ను తన పేరు మీద మార్చుకుని గుట్టు చప్పుడు లేకుండా కాజేయాలని చూడడంతో విషయం బట్టబయలు కావడంతో ఔరా మిగతా 2లో




## జగన్ అసెంబ్లీకి వెళ్లి ప్రజాసమస్యలపై గళం విప్పాలి

### -మాజీ ఎమ్మెల్సీ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి



**పులివెందుల మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల సమస్యలపై అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై గళం విప్పాలని మాజీ ఎమ్మెల్సీ పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. గురువారం ఆయన పులివెందుల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాలను అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఉన్నారని ఇది ఎంతో ఆవశ్యకతతో కూడుకున్నదని ఇలాంటి సమావేశంలో కూడా జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లకుండా ప్రతిపక్ష హోదా తనకు ఇవ్వలేదన్న సాకుతో అసెంబ్లీకి వెళ్లకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలే ఆయనకు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని అలాంటి అప్పుడు ప్రభుత్వం ఏమి చేస్తుందన్నారు పులివెందుల ప్రజలను వైయస్ జగన్ అవమానిస్తున్నారన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో జగన్ను గెలిపిస్తే పులివెందుల ప్రజా సమస్యలపై ఆయన అసెంబ్లీలో మిగతా 2లో

## జాతీయ సార్వత్రిక సమ్మెకు జిల్లా జేఏసీ, ఎన్జీఓల సంఘీభావం

**కడప టౌన్, మేజర్ న్యూస్ :** అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య వారి పిలుపు మేరకు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.విద్యాసాగర్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ శ్రీ. డి.వి.రమణ ఆదేశాల మేరకు కడప జిల్లా జేఏసీ, ఎన్జీవో అసోసియేషన్ సంఘీభావం తెలిపారు.జిల్లా ఎన్జీజివో అధ్యక్షులు బి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జాతీయ సార్వత్రిక సమ్మెకు మద్దతుగా కడప కలెక్టరేట్ ఎదుట భోజన విరామ సమయం నందు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సంధర్భంగా ఊమాట్లాడుతూ జేఏసీ నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారని తెలిపారు. నిరసన ప్రదర్శన ద్వారా కింద పేర్కొనబడిన ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరిగినది.కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు. వెంటనే వేతన సవరణ అమలు. పెండింగ్ బకాయిల చెల్లింపు. కాంట్రాక్ట్ ఉద్యోగుల మిగతా 2లో






## కడప నగర అభివృద్ధికి నిధులు తీసుకురండి

### -టిడిపి కార్పొరేటర్లకు సవాల్ విసిరిన మేయర్ పాక

**కడప క్రైమ్ మేజర్ న్యూస్:** కడప నగరపాలక సంస్థకు ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చేందుకు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు ఎందుకు ప్రయత్నించడం లేదని నగర మేయర్ పాక సురేష్ కుమార్ అన్నారు. బుధవారం నగరపాలక సంస్థలోని తమ ఛాంబర్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ మంగళవారం నాడు తెదేప కార్పొరేటర్లు సర్వ సభ్య సమావేశం గురించి కామెంట్స్ చేయడం జరిగిందని అన్నారు.సర్వసభ్య సమావేశం పెట్టాలన్న ఉద్దేశంతోనే మా పాలక వర్గం ముందుకు వెళ్లడం జరిగినది గతంలో జరిగిన సర్వ సభ్య సమావేశం యొక్క అజెండాలు ఆమోదించలేదని ఉద్దేశంతో సమావేశం ముందుకు పోవడానికి ఒక అడ్డంకిగా ఏర్పడడంతో హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన విధంగా అజంట అంశాలను ఆమోదించడం జరిగిందన్నారు. గతంలో జరిగిన సర్వసభ్య సమావేశాలలో పాలకవర్గానికి అధికారులకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనింది కాబట్టి అప్పటి పాలకవర్గం మేయర్ మిగతా 2లో

## విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

### -సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ వెంకటేశ్వర్లు

### -విద్యార్థులు నేర్చుకునే సామర్థ్యం, పుస్తక పఠనాన్ని స్వయంగా పరిశీలించిన కలెక్టర్

**పుల్లంపేట,మేజర్ న్యూస్:**పుల్లంపేట లోని సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు గురువారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఉండి చదువుకుంటున్న విద్యార్థుల అభిషేకం పుస్తక పఠనాన్ని మరియు నేర్చుకునే సామర్థ్యాన్ని స్వయంగా పరిశీలించారు. అలాగే వసతి గృహంలో సమస్యలను అడిగి తెలుసుకుంటూ, ఏవైనా మరిన్ని వసతులు మిగతా 2లో



# నేడు ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం

## - వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి


శ్రీ శివసాయి సర్వజన సంరక్షణ సమితి
తిరుమల తిరుపతి దేవస్థానములు
ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం (పింక్ బస్ ద్వారా)
తేది : 13-02-2026 శుక్రవారం
ఉదయం : 9.00 గంట నుండి మ. 3.00 గంట వరకు
స్థలం : శ్రీ వెంకట శివసాయి దేవాలయము, మోటకట్ల గ్రామం, సంబేపల్లి మండలం, అన్నమయ్య జిల్లా.
40 సంవత్సరముల వయస్సు దాటిన మహిళలలో సంక్రమించే ...
ఇట్లు
పలవలి అమరనాథ్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు

**సంబేపల్లి మేజర్ న్యూస్:** మోటకట్ల శ్రీ వెంకట శివ సాయి దేవాలయం నందు నేడు శుక్రవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పలవల అమర్నాథరెడ్డి తెలిపారు. వెంకటసుబ్బారెడ్డి వాసుదేవమ్మ జ్ఞాపకార్థం శ్రీ శివ సాయి సర్వజన సంరక్షణ సమితి సౌజన్యంతో శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ తిరుపతి (స్విమ్స్) ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. మహిళల్లో సంక్రమించే రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారకాన్సర్, నోటి క్యాన్సర్ కు సంబంధించిన 7000 నుండి 10000 రూపాయల వరకు ఖర్చయ్యే పరీక్షలను ఉచితంగా చేస్తారన్నారు. పది రకాల క్యాన్సర్లలో నోటి కుహర క్యాన్సర్ ఒకటని లక్ష మందిలో పదిమంది పురుషులకు నలుగురు స్త్రీలకు ఈ వ్యాధి బారిన పడుతున్నట్లు తెలిపారు. పొగాకు,గుట్కా,పాన్ మసాలా, జర్దా మొదలైనవి నమలడం వల్ల ధూమపానం వలన ఈ వ్యాధి సంక్రమిస్తుంది అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# జాతీయ సార్వత్రిక సమ్మెకు జిల్లా జేఏసీ, ఎన్జీఓల సంఘీభావం

**(మొదటి పేజీ తరువాయి)**క్రమబద్ధీకరణ. పెన్షనర్లకు అదనపు క్వాంటమ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.పి.ఎస్.యు లు, సొసైటీలలోని ఉద్యోగులకు 62 సంవత్సరాలకు పదవీ విరమణ,సి.పి.ఎస్ ఉద్యోగుల కోసం.మెమో 57 అమలు చెయ్యాలన్నారు. ఎన్జీవో జిల్లా సెక్రటరీ నిత్యపూజయ్య. కోశాధికారి శ్రీనివాసులు,జిల్లా సహాయ అధ్యక్షులు తిమ్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సిద్దయ్య, బాలపుల్లయ్య, దస్తగిరి. లక్ష్మీదేవి జాయింట్ సెక్రటరీ లు పద్మనాభయ్య, రాజశేఖర్, శ్రీను, హీరోమియా, సుహాసిని కుమారి, బిల్డింగ్ సోసైటీ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, సిటీ ప్రెసిడెంట్ చిన్నయ్య, పెన్షనర్స్ అసోసియేషన్ సెక్రటరీ రామూర్తి నాయుడు, డ్రైవర్ సంఘం అధ్యక్షులు కొండయ్య,నాల్గవ తరగతి అధ్యక్షులు కాటమయ్య, ఎస్టీయు నాయకులు ఇలియాస్, ఐటిఐ స్టేట్ సెక్రటరీ రత్నరాజు, జిల్లా పరిషత్ ఉద్యగుల సంఘ అధ్యక్షులు రాంమోహన్ రెడ్డి, ఉద్యగులు పాల్గొన్నారు

# కడప నగర అభివృద్ధికి నిధులు తీసుకురండి

**(మొదటి పేజీ తరువాయి)**అజెండా అంశాలను మీటింగ్ మినిట్స్ లో రికార్డు చేయాలని కోర్టులో వేయడం జరిగింది.దాని తర్వాత ఆ మినిట్స్ రికార్డు చేయకపోవడం వల్ల సర్వసభ్య సమావేశం జరగడానికి వాయిదాలు పడడం జరిగిందన్నారు.సర్వసభ్య సమావేశం జరపాలని ఉద్దేశంతోనే కమిషనర్ తో కూలంకుషంగా చర్చించి అజెండాను ప్రిపేర్ చేయమని చెప్పారు ,అంత లోపల లోనే 15 ఫైనాన్స్ నిధులు రావడం వలన ఆలస్యం జరిగిందన్నారు.సర్వసభ్య సమావేశం జరిపేందుకు వారం రోజులు ముందే ఎక్స్ అఫిషియో మెంబర్ లు , కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్ లకు అజెండా పంపడం జరిగింది కాబట్టి సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. సమావేశంలో ప్రజా సమస్యల గురించి చర్చించి వాటిని అమలు పరచాలని ఉద్దేశంతోనే మా పాలకవర్గం అందరం కూడా ప్రయత్నం చేశాము. టిడిపి కార్పొరేటర్లు చెప్పినట్టు ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశాలలో ఉన్నప్పుడు జరిపాలనే ఉద్దేశ్యం మా పాలకవర్గానికి ఎక్కడా కూడా లేదన్నారు.అసెంబ్లీ సమావేశాలు 11వ తేదీ నుండి జరుగుతుందని ఫిబ్రవరి 10వ తేదీన సమావేశం లో వారందరూ కూడా పాల్గొంటారని అర్థవంతమైన చర్చ జరుగుతుందని ఉద్దేశంతోనే సర్వసభ్య సమావేశం పెట్టామన్నారు.ఇప్పుడు గనక జరపకపోతే మార్చి 17వ తేదీకి పాలకవర్గ సమయం అయిపోయే పరిస్థితి ఉంది కాబట్టి సమావేశం పెట్టడం జరిగింది ఉద్దేశపూర్వకంగా కానీ వాళ్లు వస్తే ఎదురుకోలేమనే భావన గాని మా పాలకవర్గానికి లేదని తెలిపారు.18 నెలల నుంచి సర్వసభ్య సమావేశం సజావుగా జరగడం లేదు కాబట్టి అందరు కలయికతో నగరాభివృద్ధి కోసం ముందుకు వెళ్లాలని ఉద్దేశంతో సమావేశం నిర్వహించమన్నారు.టిడిపి కార్పొరేటర్లు ఆరోపణలు ఆరోపణలతోనే కాలం గడుపుతున్నారు తప్ప ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చేందుకు ఎటువంటి ప్రయత్నాలు చేయడం లేదని ఆయన దయపట్టారు. ఆరోపణలు చేసిన తెదేప కార్పొరేటర్లు ఎందుకు సర్వసభ్య సమావేశానికి రాలేదని ఆయన ప్రశ్నించారు. గతంలోనే పాత బస్టాండ్ పీపీపీ మోడ్ లో అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో తీర్మానాలు చేశారు.ప్రభుత్వంమే పీపీపీ మోడ్ లో పోవాలని వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ లో చెప్పింది, కమిషనర్ మీటింగ్ లో కూడా ప్రభుత్వం ద్వారా పీపీపీ మోడ్ లో వచ్చింది అని చెప్పారు, గతంలో గాంధీ పార్క్ సాయి మౌర్య కంపెనీ వారికి పీపీపీ మోడ్ లో ఇవ్వగా ఏమీ జరగలేదని ప్రజలలో ఒక అపోహ ఉన్నది తొలగించడం కోసమే పీపీపీ మోడ్ విధానం లేకుండా ప్రభుత్వం నుండి లేదా బ్యాంకు రుణాల ద్వారా డెవలప్ చేయాలని ఉద్దేశంతోనే తిరస్కరించమన్నారు.అమృత్ స్కీం లో సంబంధించి 17 కోట్లు అయితే నేమి స్టాంప్ డ్యూటీకి సంబంధించి 53 కోట్లు బీపీస్, లరస్, నిధులు కడప కార్పొరేషన్ కు క్రెడిట్ కావడం లేదని జీతభత్యాలకు ఆర్థిక పరిస్థితి లేనందున ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించడానికి ముఖ్యమంత్రి మంత్రులకు లేఖ వ్రాయడం జరిగింది తెదేపా కార్పొరేటర్లు ఎమ్మెల్యే ద్వారా నిధులు రాబట్టి కడప నగర అభివృద్ధికి దోహదపడాలని పేర్కొన్నారు. మార్చి 17వ తేదీన మా పాలకవర్గం ముగియనందున అందరూ కలిసి కడప నగర అభివృద్ధికి పాటుపడాలని మేయర్ పాక సురేష్ కుమార్ తెలిపారు.







# విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

**(మొదటి పేజీ తరువాయి)**సమస్యలను త్వరగా పరిష్కరించాలి,, రెవిన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజల పట్ల గౌరవంగా వ్యవహరించాలని, వారికి అర్థమయ్యే రీతిలో సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలియజేశారు. గురువారం ఆయన పుల్లంపేట తాహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్మోహన్, తాహసిల్దార్ పుల్లారెడ్డి ఇతర అధికారులు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆన్లైన్ కబ్జా

**(మొదటి పేజీ తరువాయి)** సర్పంచు ఇదెక్కడ తీరు రా బాబు అంటూ అందరూ ముక్కున వేలేసుకోవడంతోపాటు ఇంటి యజమాని అవాక్కు అయ్యి నెత్తి నోరు బాదుకుంటున్నారు. మరి సర్పంచ్ అంటే గ్రామాన్ని అభివృద్ధి చేయాలి కానీ గ్రామంలో ఉండే ప్రజల ఆస్తులను తమ పేరు మీద మార్చుకుంటూ తాను అభివృద్ధి చెందేందుకు ఉపయోగించుకుంటుంటే మరి పంచాయతీ ప్రజలను కాపాడేదెవరు అంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**వివరాల్లోకి వెళితే :** కొండమాచపల్లి గ్రామపంచాయతీలో భీమి శెట్టి చిన్నయ్య అనే వ్యక్తి తన 30 సంవత్సరాల చరిత్ర కలిగిన ఇంటికి అనేక సంవత్సరాలుగా ఇంటి పన్ను కడుతున్నారు. డోర్ నెంబర్ 1/129 భీమిశెట్టి చిన్నయ్యది.వ్యాపార రిత్య భీమిశెట్టి చిన్నయ్య ఇతర ప్రాంతాలకు వెళ్తుండే అలవాటు ఉండటంతో, స్థానికంగా ఆయన లేకపోవడం చూసి ఇది అదునుగా సర్పంచ్ మెరువ శివ నారాయణ గత సంవత్సరం గ్రామపంచాయతీ అధికారులు సహకారంతో ఆన్లైన్ లాగిన్‌లో ఆయన పేరుతో ఇంటి పన్నులు నమోదు చేసుకున్నారు. ఆన్లైన్ చేసేటప్పుడు భీమిశెట్టి చిన్నయ్య తొలగించి సర్పంచ్ మేరువ శివ నారాయ పేరు ఆన్లైన్లో ఎక్కించుకొని 2024-2025 సంవత్సరానికి జూన్ 20వ తేదీ 343 తను పేరుతో ఇంటి పన్ను చెల్లించారు. తర్వాత సంవత్సరం చిన్నయ్య సెల్ నెంబర్ ను కూడా నవంబర్ 20వ తేదీన 364 రూపాయలు తన పేరుతో రెండోసారి కూడా కట్టున్నారు. భీమి శెట్టి చిన్నయ్యను తొలగించి సర్పంచ్ మేరు శివ నారాయణ పేరును ఆన్లైన్ లోకి ఎక్కించి తను సెల్ నెంబర్ కూడా ఎక్కించుకొని దర్జాగా భీమిశెట్టి చిన్నయ్య ఇంటిని ఆన్లైన్లో కబ్జా చేసేసారు. అసలు సర్పంచ్ హోదాలో అధికారిక లాగిన్ ఉపయోగించి ఇతరులకు సంబంధించిన ఆస్తులను తన పేరు మీద పన్నులు చెల్లించినట్లు మార్చుకొని దర్జాగా ఆన్లైన్ కబ్జాలకు పాల్పడిన సర్పంచ్ పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరి అధికార దుర్వినియోగం తో పాటు ఆన్లైన్ అవకతవకలకు పాల్పడి అధికారుల సహకారంతో సర్పంచ్ ఈ వ్యవహారానికి పాల్పడ్డాడా లేక బయట వ్యక్తుల ప్రమేయంతో ఇతరుల ఆస్తులను తన పేరు మీద మార్చుకునేందుకు ప్రయత్నించారో ఉన్నతాధికారులు విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

తన ఇంటిని ఆన్లైన్లో కబ్జా చేసేసి మొదటిసారి పేరు మార్చుకుని, రెండవసారి ఫోన్ నెంబర్ మార్చుకొని ఆన్లైన్లో కబ్జా చేసి తన ఆస్తిని కాజేయాలని చూసిన సర్పంచ్ పై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని బాధితుడు భీమిశెట్టి చిన్నయ్య అధికారులకు ఫిర్యాదు చేశారు. అసలు సర్పంచ్ గా ఉన్న వ్యక్తి ఇతరుల ఆస్తులను కాజేసేందుకు ప్రభుత్వానికి సంబంధించిన లాగిన్ ను ఉపయోగించడం, అందులో ఊరిలో లేని వారి పేర్లను తొలగించి తన పేర్లను ఎక్కించుకోవడం చూస్తుంటే ఇలా ఎన్ని అవకతవకలు జరిగాయో అర్థం కాలేదని, భవిష్యత్తులో ఇలాంటి అవకతవకులు జరగకూడదంటే కచ్చితంగా సర్పంచ్ పై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగు విచారణ జరపాలని ఆయన కోరారు.

# ఆర్టీసీ ఈడీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.ఎస్.టి రాఘవరావు

## - ఘనంగా సన్మానించిన ఎం.ఎన్.యు నాయకులు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఏపీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుగా గురువారం కడపలో ఎస్.ఎస్.టి రాఘవరావు బాధ్యతలు స్వీకరించారు.ఈ నేపథ్యంలో అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లెకి చెందిన ఎం.ఎన్.యు కడప జోన్ అధ్యక్షులు పి.వినోద్ బాబు,జోనల్ కార్యదర్శి ఎం.చెన్నారెడ్డి ఆధ్వర్యంలో కలసి శు భాకాంక్షలు తెలియజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు,సీనియర్ నాయకులు ఎన్.వి.రమణ,రాష్ట్ర కార్యదర్శి ఎస్.శ్రీరామ్ నాయక్,సత్యసాయి జిల్లా కార్యదర్శి షబ్బీర్,అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.ఎస్.ఎం రాజు,చిత్తూరు జిల్లా కార్యదర్శి ఆరని ఉపేంద్ర,చిత్తూరు జిల్లా అధ్యక్షులు బి.ఆర్.మోహన్,కర్నూలు జిల్లా కార్యదర్శి పి.ఎండి.ఇస్మాయిల్,నంద్యాల జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జోనల్ కార్యదర్శి,జోనల్ వ్యాప్త సమస్యలను ఈ.డి.దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.ముఖ్యంగా జోన్ వ్యాప్తంగా 1/19 సర్క్యులర్ అమలు పరచాలని,కర్నూలు కడప జిల్లాలలో అమలు కాని విషయాన్ని చర్చించారు.అనంతపురం,కడప మరియు కర్నూలు జిల్లాలలో ఏడీసీల ప్రమోషన్లలో ఆలస్యం జరగకుండా చూడాలని కోరారు.

# జగన్ అసెంబ్లీకి వెళ్లి ప్రజాసమస్యలపై గళం విప్పాలి

**(మొదటి పేజీ తరువాయి)**మాట్లాడకుండా ప్రతిపక్ష హోదా కావాలి అనే తప్ప పులివెందుల ప్రాంత ప్రజలపై నమ్మకం లేదన్నారు. ఏది ఏమైనా పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి పులివెందుల ప్రాంత సమస్యలపై గళం విప్పి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ,మహబూబ్ బాషా , విజయకుమార్ రెడ్డి , అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# LOSS OF PASSPORT

THAMMISETTY SARASWATHI W/O TAMMISETTY SREENIVASULU, resident of 7/738-1,M J. KUNTA, chinna chowk, kadapa, ysr District, lost my passport bearing No B7585599 issued on 24-11-2023 by Regional passport office, Vijayawada on 04-02-2026 while I was going to get a xerox copy at M J. KUNTA, KADAPA, YSR KADAPA DISTRICT. I request any body traced out my passport, please kindly may handover the same to me in my above mentioned address, phone No. 9182874922.

# దూరవిద్య సమాచారం కోసం ప్రత్యేక డొమైన్

**-ప్రారంభించిన వై.వి.యూ... వి.సి. ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్..**



**పెండ్లిమర్రి మేజర్ న్యూస్:** యోగి వేమన విశ్వవిద్యాలయం దూరవిద్య సంబంధిత సమగ్ర సమాచారం అందుబాటులోకి తెస్తూ వై.వీ.యూ వెబ్సైట్లో ప్రత్యేక డొమైన్ ను ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఆవిష్కరించారు. రిజిస్ట్రార్ ఆచార్య పి పద్మ, దూరవిద్య సంచాలకులు ఆచార్య కె. కృష్ణారెడ్డి, ఐటీ సెల్ డైరెక్టర్ ఆచార్య తుమ్మల కుంట శివ తో కలిసి డొమైన్ ను ప్రారంభించారు. సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ( సి.డి.ఒ.ఇ) విశ్వవిద్యాలయ , అనుబంధ దూరవిద్యా కేంద్రాల కు అవసరమైన సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. కోర్సులు, అడ్మిషన్ నోటిఫికేషన్లు, సిలబస్, ఫీజులు, విద్యార్థుల కాంటాక్ట్ క్లాసులు, ఎగ్జామ్స్ సంబంధించిన మోడల్ పేపర్లు, ఎగ్జామ్స్ షెడ్యూల్స్, లర్నింగ్ మెటీరియల్ ఇలా అన్ని అంశాలకు సంబంధించిన సమాచారం లభిస్తుందన్నారు. దూర విద్యా సంచాలకులు ఆచార్య కె. కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎశీసవ.ఎజబ.వసబ.అఅ అనే వెబ్సైట్ను సందర్శించి దూరవిద్య సమాచారం తెలుసుకోవచ్చన్నారు. ఇంకా ఈ సమావేశంలో దూరవిద్య సహ సంచాలకులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు విరమించుకోవాలి

**- ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర**

**- ఏఐటియూసి ఆధ్వర్యంలో నిరసన**




**వేంపల్లె మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి, ఏఐటియూసి జిల్లా నేత బాదుల్లా, ప్రాంతీయ అధ్యక్షుడు రామంజనేయులు, కార్యదర్శి కొత్తకాల్వ బ్రహ్మం లు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద ఏఐటియూసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నట్లు మండిపడ్డారు. కార్పొరేట్ల సేవల్లో నిమగ్నమైన కేంద్ర ప్రభుత్వం కష్టజీవులకు, కార్మికులకు నష్టం చేకూర్చేలా 4 లేబర్ కోడ్లను ప్రవేశ పెట్టిందన్నారు. దీంతో కనీస వేతనాలు, ఉద్యోగ భద్రతపై ప్రశ్నించే హక్కు కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యోద్యమ నాటి చట్టాలను రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకోవడం దుర్మార్గపు చర్య అని అన్నారు. గ్రామీణ పేదలకు ఎంతో ఆర్థిక ఆసరాగా ఉన్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఆ ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించరని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ, భవన నిర్మాణ కార్మికులు, ట్రిపుల్ ఐటీ సెక్యూరిటీ యూనియన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రియంబర్స్మెంట్ విడుదల చేసిన లోకేష్కి కృతజ్ఞతలు

**-ఆర్ఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్..**

**కడప మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయి 1200 కోట్లు విడుదల అయిన సందర్భంగా రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ( ఆర్ ఎస్ యు)రాష్ట్రవ్యాప్తంగా థాంక్యూ లోకేష్ సార్ అంటూ అభినందన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగానే కడప నగరంలోని స్థానిక వై జంక్షన్ కూడలి లో గురువారం నాడు అభినందన కార్యక్రమంలో లోకేష్ బాబు ఫోటోలు పట్టుకొని కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కోసం ఆర్ ఎస్ యు జిల్లా ల వారి గా పోరాటాలు చేసిందని అందులో భాగంగానే విజయవాడ కేంద్రంగా ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల కోసం అన్ని జిల్లాల నాయకులతో కలుపుకొని భారీ ఎత్తున ధర్నాలు నిర్వహించిన క్రమంలో నిన్నటి రోజున ఫీజు రియంబర్స్మెంట్ రియంబర్స్మెంట్ 1200 కోట్లు విడుదలైన నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ పెండింగ్లో ఉన్న మిగిలిన ఫీజు రీయింబర్స్మెంట్ తొందర్లో విడుదల చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు రాష్ట్ర కమిటీ సభ్యుడు గురు మోహన్, జిల్లా ఉపాధ్యక్షుడు కొండయ్య, కడప నగర కార్యదర్శి జశ్వంత్, కడప నగర సహాయ కార్యదర్శి వంశి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..




# నేటి లేగదూడలే రేపటి రైతులకు ఆదాయం ఇచ్చేపాడి పశువులు..!

**-నందిపల్లె లో లేగదూడల ప్రదర్శన..**

**-కడప జిల్లా కార్యనిర్వాహక అధి కారి డా.తిమ్మారెడ్డి..**



**బద్వేల్ మేజర్ న్యూస్:** నేటి లేగదూడలే రేపటి రైతులకు ఆదాయం ఇచ్చేపాడి పశువులని కడప జిల్లా కార్యనిర్వాహక అధి కారి డా.తిమ్మారెడ్డి తెలిపారు.ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉదయం నందిపల్లి గ్రామంలో లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంనికి కడప జిల్లా కార్యనిర్వాహక అధికారి డా.తిమ్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించడమైనది. ఈ ప్రదర్శన నందు 65 లేగదూడలును. రైతులు తీసుకువచ్చారు.ఈ కార్యక్రమం నందు డా॥ తిమ్మారెడ్డి మాట్లాడుతూ నేటి లేగదూడలే రేపటి పాడి పశువులు అని, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన "లింగ నిర్ధారిత వీర్యం" (సెక్స్ సార్టెడ్ సెమిన్ – ఎస్ ఎస్ఎస్) ద్వారా పెయ్య దూడలు పొంది అధిక ఆదాయం పొందవచ్చని, ఇది ప్రతి పశువైద్యశాల నందు అందుబాటులో ఉందని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. దూడలకు సరిపడు పాలు వదలాలని, సమయానికి నట్టల నివారణ మందులు త్రాపించాలని రైతులను కోరారు. బద్వేలు ఏరియా సహాయ సంచాలకులు డా. నాగభూషణం మాట్లాడుతూ పశువులలో, దూడలలో సమీకృత దాణా యొక్క ఆవశ్యకత, పచ్చిమేత వల్ల



ఉపయోగాలు, ఉపాధి హామీ ద్వారా గడ్డి పెంపకంపై విశదీకరించారు. చిన్నకేశంపల్లి పశు వైద్యాధికారి డా.లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ లేగదూడల పెంపకం గురించి వివరించారు. ఈ ప్రదర్శన నందు మన్యం శివారెడ్డి దూడకు మొదటి బహుమతి, సానపురెడ్డి మనోహర రెడ్డి దూడకు ద్వితీయ బహుమతి, పంగా రామసుబ్బమ్మ దూడకు తృతీయ బహుమతి గెలుచుకున్నాయి. ప్రదర్శనలో దూడలతో పాల్గొన్న ప్రతి రైతుకు బహుమతితో పాటు లివర్ టానిక్లు, మినరల్ బ్లాక్స్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం నందు ఏ హెచ్ ఏ లు సుబ్బరాజు, ఉమామవేశ్వరరావు రామసుబ్బమ్మ, గంగాదేవి, గోపాలమిత్రలు వేణుగోపాల్, రమణ,మాజీ ఎంపీటీసీ రామిరెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

# సచివాలయాలపై జగనన్న ముద్రను మార్చగలరా..?

**-వైకాపా సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి డా. తవ్వా వెంకటయ్య**

**కడప టౌన్, మేజర్ న్యూస్:** గ్రామాల కేంద్రీకృతంగా పాలన సాగాలనే ఉద్దేశంతో జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన సచివాలయాలను పేరు మార్చినంత సులభంగా వాటిపైన జగన్మోహన్ రెడ్డి ముద్రను మార్చగలరా? అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , ఆంధ్ర ప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వసభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.గురువారం ఆయన నగరంలో మీడియాతో మాట్లాడుతూనిజమైన గ్రామ స్వరాజ్యాన్ని ఆశించిన గాంధీజీ స్ఫూర్తితో 2019 అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గ్రామ సచివాలయాలపై కూటమి సర్కారు ప్రారంభం నుండి విషం చిమ్ముతుంద న్నారు.అందులో భాగంగానే 2026 ఫిబ్రవరిలో మంత్రి మండలి ఆమోదించిన గ్రామ సచివాలయం మార్పు అంశాన్ని శాసనసభ ఆమోదించిందన్నారు. కూటమి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రతి సంక్షేమ కార్యక్రమానికి పేరు మార్చుకోవడం తప్ప రాష్ట్ర అభివృద్ధికి ఒక అడుగు కూడా ముందుకు వేసింది లేదని ఎద్దేవా చేశారు.జగన్ అమ్మ ఒడిని ఏర్పాటు చేస్తే దాన్ని తల్లికి వందనంగా మార్చుకున్నారని నేడు సచివాలయాల పేరును "స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాలు"గా మార్చారన్నారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు పడినా ఈ రాష్ట్రంలో గ్రామాలలో , వార్డులలో ఏర్పాటైన సచివాలయాలకు ఆద్యుడు జగన్ మోహన్ రెడ్డే అన్నారు. రాష్ట్ర పాలన వ్యవస్థను మండలాలకు తీసుకువచ్చిన నాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావని, దానిని గ్రామస్థాయికి తీసుకుని వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఈ ఇరువురు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నిలిచిపోతారన్నారు.



# అంగరంగ వైభవంగా కాశీ విశ్వేశ్వర స్వామి శివరాత్రి మహోత్సవాలు



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** భక్తులు కోరిన కోర్కెలు తీర్చే బోలా శంకరుడు ఒంటిమిట్ట శ్రీశ్రీశ్రీ కాశీవిశ్వేశ్వరుడు. మండల కేంద్రమైన ఒంటిమిట్ట చెరువు కట్టపై వెలసిన శ్రీశ్రీశ్రీ కాశివిశ్వేశ్వర దేవాలయంలో ఆదివారం మహా శివరాత్రి వేడుకలను భక్తుల ఆర్థిక సహాయంతో ఆలయ ధర్మకర్త గుండ్రాతి మహేశ్వరయ్య ఘనంగా నిర్వహించనున్నారు. మహాశివరాత్రి వేడుకల వివరాలు.. తెల్లవారుజాము నుండే కాశీ విశ్వేశ్వరుడికి విశిష్ట పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు మొదలవుతాయి. స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తుల కోసం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ ఆలయంలోని శివలింగం విశిష్టత..మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని నర్మదానదిలో స్వయంభుగా లభించిన బ్రాహ్మసూతం బాణ శివలింగం. ఈ లింగానికి వారణాసిలోని కాశీలో జలాభిషేకం చేసి, 2001 సంవత్సరంలో ఇక్కడ ప్రతిష్టించారు. ఈ ఆలయాన్ని కీర్తి శేషులు వెంకయ్య స్వామి నిర్మించారు. అప్పటి నుంచి ఇక్కడికి వచ్చిన భక్తులు తమ కోర్కెలను నెరవేర్చాలని కాశివిశ్వేశ్వర స్వామిని కోరుకుంటున్నారు. అలా కోరిన కోర్కెలు తీరిన ఎంతోమంది భక్తులు ఇక్కడికి వచ్చి వారి మొక్కలను తీర్చుకుంటున్నారు.

**పొరుగు సేవల ఉద్యోగ ప్రకటన (సవరణ)**

కడప జిల్లా నందు పొరుగు సేవల పద్ధతిలో పనిచేయుటకు ఈ కింద తెలిపిన సిబ్బంది కావలెను.
1) 132 KVSS C Orampadu
High skilled : 4 Nos Diploma in Electrical Engineering,
Roster: BC-B (w),OC,OC(w) and Sc (w)
Skilled ITI ELECTRICAL 4 Nos Roster OC, BC-C, OC & SC
2) 132 KVSS Badvel un-Skilled 1 No Roster BC-E 10 th pass
నిబంధనలు: 1 వయస్సు 18 నుండి 35 సంవత్సరములు (ప్రకటనతేదీ దినము వరకు )
2. అభ్యర్థులను పూర్తిగా మెరిట్ ఆధారంగా తీసుకొనబడును
3). అభ్యర్థులను మండల, రెవెన్యూ డివిజన్, జిల్లా ప్రాతిపదికన ప్రాధాన్యత క్రమంలో పరిగణించబడును
4). అభ్యర్థులు 132 కెవి విద్యుత్ ఉపకేంద్రము నందు ఏ మేరకు విధులు నిర్వర్తించగలరు అన్న నిర్ణయం తీసుకొనుటకు మరియు వారిని ఎంపిక చేయుటకు లేదా తిరస్కరించుటకు గాని కాంట్రాక్టర్ వారికి పూర్తి అధికారం ఉండును 5). పైన తెలిపిన ఖాళీలు తాత్కాలికం మాత్రమే వాటిని భర్తీ చేయుటకు గాని, మార్పు చేయుటకు గాని పూర్తి రద్దు చేయటం గాని అధికారం ఉండును 6). అభ్యర్థులు వారి బయోడేటా తమ ధ్రువీకరించిన విద్యార్హత పత్రాలతో పాటు ఆధార్ కార్డు తమ సంబంధిత తాసిల్దారు వారిచే 6 నెలల్లోపు జారీ చేయబడిన కుల మరియు నివాస ధ్రువీకరణ పత్రాలు జత చేయవలెను
7) కవరు పైన ఏ ఉద్యోగమునకు ఏ విద్యుత్ ఉపకేంద్రమునకు దరఖాస్తు చేస్తున్నారో కనబరుస్తూ షీల్డ్ కవర్ ద్వారా మేనేజింగ్ డైరెక్టర్, SN Constructions D.No 38/172-3-124 Pratap Co-operative Colony, Buddayapalli, Kadapa 516002.
20-02-2026వ తేదీ మధ్యాహ్నం 2 గంటల లోపల దరఖాస్తులు చేరవలెను సమయం దాటి వచ్చిన వాటినీ ఎటువంటి పరిస్థితిలో స్వీకరించబడవు
ముఖ్య గమనిక: సర్టిఫికెట్లు జతపరచని, పై నిబంధనలు పాటించని వారి దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లో స్వీకరించబడవు.

మేనేజింగ్ డైరెక్టర్,
SN Constructions, Kadapa

# గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### గ్రామ సందర్శనలో చిట్వేలి ఎస్సై వినోద్ కుమార్



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** ప్రజలు చట్టాలపై అవగాహన అవసరమని సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిట్వేలి ఎస్సై వినోద్ కుమార్, వెల్లడించారు. గురువారం, చిట్వేలి మండల పరిధిలోని ఎం గొల్లపల్లి గ్రామాన్ని చిట్వేలి ఎస్సై వినోద్ కుమార్, సిబ్బందితో సందర్శించారు. గ్రామ సందర్శనలో ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, తెలియజేశారు. హెల్మెట్ ధరించి బైక్ నడపడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చు అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పై ప్రజలకు అవగాహన అవసరమన్నారు. సెల్ ఫోన్ల ద్వారా సైబర్ ఉచ్చులో ఇరుక్కోవద్దని ప్రజలకు సూచించారు. గ్రామాలలో దొంగతనాలు మహిళా భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మహిళలకు శక్తి యాప్, ప్రతి మహిళా సెల్ఫోన్లో యాప్ను డౌన్లోడ్ చేసుకొని వినియోగించుకోవచ్చని తద్వారా భద్రత చేకూరుతుందన్నారు. గ్రామాలలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పాలన్న ప్రజల సహకారంతోనే సాధ్యమన్నారు. గ్రామాల్లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆ గ్రామంలోని ప్రజల దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆ గ్రామ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. తద్వారా సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని కూడా గ్రామ సందర్శనలో తెలియజేశారు. పేకాట, కోడిపందాలు, జూదం, గంజాయి, ఎర్రచందనం అక్రమ రవాణా, వంటి వాటిపై ప్రజలకు పూర్తి అవగాహన అవసరమని ఈ యొక్క కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. పచ్చని పల్లె పచ్చని పందిరి లాంటిదని ఆ చలువ పందిరి కింద ప్రశాంతంగా ఉండాల్సిన ప్రజలు అలజడికి గురికాకుండా చూసుకోవడం మన అందరి బాధ్యతగా తీసుకోవాలని ప్రజలకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వసూళ్లలో అవకతవకలు

**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేట మండలం బి.కొత్తపల్లి గ్రామ పంచాయతీలో ఇంటి పన్ను వసూళ్ల వ్యవహారం తీవ్ర వివాదానికి దారి తీసింది. సాధారణంగా రూ.120 నుంచి రూ.180 మధ్య ఉండాల్సిన ఇంటి పన్నును రూ.300కు పైగా వసూలు చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, పన్ను చెల్లించినప్పటికీ రసీదులు ఇవ్వకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఎంపీడీవో దివిజా సంపతి స్పందిస్తూ, పంచాయతీ కార్యదర్శి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. అదనపు వసూళ్లకు సంబంధించి అధికారులు ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో గురువారం ఏఓ వెంకటరమణ గ్రామంలోవిచారణచేపట్టారని,విచారణలోపంచాయతీ కార్యదర్శి తప్పిదం చేసినట్లు తేలితే కఠిన చర్యలు తప్పవని ఎంపీడీవో హెచ్చరించారు.

# తమ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### బాధితురాలు నసీబ్ జాన్



**కడప మేజర్ న్యూస్ :** పేద వర్గానికి చెందిన తమ స్థలాన్ని కబ్జా చేసిన జిలాని పై చర్యలు తీసుకుని తమకు తగిన న్యాయం చేయాలని కడప నగరం గుర్రాలగడ్డకు చెందిన నసీబ్‌జాన్ పలు దపాలు కలెక్టర్‌కి ఎస్పికి వినతి పత్రం ఇచ్చామన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఈ ఆమె మీడియాతో మాట్లాడారు. గత కొన్నిరోజులుగా తమకు మగవారు ఎవరూ లేరని గుర్రాలగడ్డ దస్తగిరి జెండా డోర్ నెంబర్ 7/959 గల గుణాది స్థలం ఆక్రమణకు గురవుతోందన్నారు. తమ స్థలం ప్రక్కనగల జిలాన్ అనే వ్యక్తి దౌర్జన్య పూరితంగా వ్యవహారిస్తూ స్థల ఆక్రమణతో ముందుకు సాగుతున్నాడన్నారు. అతని వలన మాకు ప్రాణ హాని ఉందని తెలిపారు. ఈ విషయంపై పలువురు అధికారులకు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ విషయంపై ఇప్పటికైనా కలెక్టర్ ఎస్పీస్పందించిమాకున్యాయం చేయాలం టున్నారు. తమకంటూ ఎవరూ లేనందున తమ పట్ల దౌర్జన్యకరంగా వ్యవహారించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికా రులు తక్షణమే జోక్యం చేసుకుని తమ స్థలాన్ని తమకు అప్పగించడంతోపాటు తమకుతగిన న్యాయం జరిగేలాచూడాలనికోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నజీబ్‌జాన్, కమల్ బి, సాబీర్ ఉనీషా, సహచరులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చదువుల్లో రానించి ఉన్నతస్థాయికీ ఎదగాలి

- జడ్పీటీసీ సభ్యుడు ఎమ్. రవికుమార్ రెడ్డి
- పదోతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదలతోవిద్యను అభ్యసించి, చదువుల్లో రానించి ఉన్నతస్థాయికీ ఎదగాలని వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడుమాచిరెడ్డిరవికుమార్ రెడ్డి ఆకాంక్షించారు. గురువారం వైస్ ఎంపీపీ బాబాషరీఫ్ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రానించినప్పుడే భవిష్యత్ కి పునాది వేసినట్లేనని, ఆ దిశగా ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదలతోవిద్యనుఅభ్యసించిందేకుకృషి చేయాలని కోరారు. చదువుల ద్వారా సమాజాన్ని మెరుగైన దిశగాఅడుగులువేసేందుకు దోహద పడాలన్నారు. పదోతరగతి ఫలితాల్లో వంద శాతం మెరిట్ సాధించేలాకష్టపడి,ఇష్టపడిచదవాలని, తమ తల్లిదండ్రుల కళలను సాకారం చేసేందుకు ప్రయత్నించాలని విజ్ఞప్తి చేశారు. విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యం పడుతుందన్నారు. బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే పదోతరగతి తర్వాత విధ్యార్థుల సౌలభ్యం, సౌకర్యార్థం కోసం ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలను కూడా ఈ ప్రాంతంలోనే ఏర్పాటు చేశారని, ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రహంతుల్లా ఖాన్, పాఠశాల ఇంఛార్జీ హెచ్ఎం ఖయ్యూం, ఉపాధ్యాయులు అక్బర్ బాషా, రియాజుర్రెహ్మాన్, రమణ, షాహీన్, శారద తదితరులు పాల్గొన్నారు.

## మిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.పుగళరసికి డాక్టరేట్

### – అన్నా యూనివర్సిటీ సెంటర్ ఫర్ రీసెర్చ్ ప్రదానం

**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న కె.పుగళరసి చెన్నైలోని అన్నా యూనివర్సిటీ సెంటర్ ఫర్ రీసెర్చ్ నుంచి డాక్టరేట్ పట్టా పొందినట్లు మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ అన్నా యూనివర్సిటీ సెంటర్ ఫర్ రీసెర్చ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ కే.సత్యవేల్ పర్యవేక్షణలో ఇంప్రూవ్డ్ కన్వల్యూషనల్ న్యూరల్ నెట్‌వర్క్ ఎవల్యూషనరీ ఆల్గోరిథం ఉపయోగించి బ్రెయిన్ ట్యూమర్ గుర్తింపు మరియు వర్గీకరణ అనే అంశంపై చేసిన పరిశోధనకుగాను పీహెచ్‌డీ డిగ్రీ ప్రదానం చేయబడిందని తెలిపారు.



డాక్టరేట్ అందుకున్న కె.పుగళరసిని యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎస్.కుసుమ, అధ్యాపకులు మరియు ఇతరులు అభినందనలు తెలియజేశారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్‌కు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

### డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మల్లేష్



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని ఓఎల్ఎఫ్ బెస్ట్ బ్రయాన్ హాస్పిటల్ లను డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మల్లేష్ గురువారంఆకస్మికంగా తనిఖీచేసి అనంతరం హాస్పిటల్ ల రిజిస్ట్రేషన్‌ను పరిశీలించారు. ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని, లేనిపక్షంలోచట్టపరమైన చర్యలు తీసుకోబడునని ఆయనతెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జయరాం డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్‌ఆఫీసర్ సాదువెంకటేశ్వర్లు,సూపర్వైజర్ వెంకటేష్ లు పాల్గొన్నారు.



## నిత్య పూజ కోన బ్రహ్మోత్సవాలకు చమర్తికి ఆహ్వానం



**సిద్ధవటం,మేజర్‌న్యూస్;** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుకు ఆహ్వానం అందించామని ఆలయ పాలకవర్గ చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. మండలంలోని లంకమల అభయారణ్యం లో వెలసిన శ్రీ నిత్య పూజేశ్వర మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుకు ఆహ్వానం అందించామని గురువారం ఆలయ పాలకవర్గ చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. భక్తులకు మెరుగైన వసతులు ఏర్పాటు చేశామని వన్యప్రాణులు దృష్టిలో పెట్టుకొని వారి మనుగడ కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నామని, భక్తులు మీ విలువైన వస్తువులు జాగ్రత్తగా పెట్టుకోవాలని పోలీసులకు అధికారులకు భక్తులు సహకరించి ప్రతి ఒక్కరూ స్వామివారి దర్శనం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆలయ ఈవో శ్రీధర్ ఆలయ సిబ్బంది చంద్ర పాల్గొన్నారు.

# అట వస్తువుల పంపిణీ

**తొండూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని ఉదవగండ్ల గ్రామంలో ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో గురువారం నాడు సుజాలన్ –రేనం సంస్థ లు వారు ఆ ట వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ ఆట వస్తువుల పంపిణికి మాస్ ఎడ్యుకేషన్ వారి సహకారంతో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఎదుగుదల తోపాటు శారీరక ఎదుగుదల ముఖ్యమని చరవాణి కి దూరంగా ఉంటూక్రీడల పట్ల ఆసక్తి కనపరచలన్నారు. అలాగే క్రీడలు ఉల్లాసం ఉత్సహం ఆరోగ్యంగా ఉండేటందుకు ఉపయోగపడుతుందన్నారు. ఆటవస్తువులు అందజేసిన సుజాలన్ –రేనం సంస్థలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు. సంస్థ ప్రతినిధులు. విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్లను రద్దు చేయాలి

### కేంద్రకార్మిక విధానాలను వ్యతిరేకించండి




**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలనుతీవ్రంగావ్యతిరేకించికార్మిక హక్కులను కాపాడుకుందాం అని సిఐటియు మండల కన్వీనర్ గండి సునీల్ కుమార్ పేర్కొన్నారు దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలోభాగంగా బ్రహ్మంగారిమఠంలో సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాల నుంచి ఐదు రోడ్ల కొలది వరకు ర్యాలీ నిర్వహించి కూడలిలో తమ నిరసన వ్యక్తం చేశారు అనంతరం ఆర్ఐ లీలా కృష్ణ యాదవ్ కు వినతి పత్రంఅందజేశారు.ర్యాలీలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలుమంజులప్రభావతిఅనురాధనాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు



## మానవతా సంస్థ ఆధ్వర్యంలో మైక్ సెట్ వితరణ



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** రిటైర్డ్ హిందీ ఉపాధ్యాయులు మహబూబ్ బాషా తను పనిచేసి రిటైర్డ్ అయిన పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీకే రాచపల్లి కు దాదాపు 12 వేల రూపాయలు విలువచేసే మైక్ సెట్ ను మానవతా సుండుపల్లి సంస్థ ఆధ్వర్యంలో బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయురాలుమాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహబూబ్ బాషాలాగా సేవాగుణం అలవర్చుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో దాత మహబూబ్ బాషా తో పాటు మానవతా డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి ఉమ్మడి కడప జిల్లా ఆర్థిక కార్యదర్శి హరికుమార్ ఇస్మాయిల్ ప్రసాద్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పొలతల క్షేత్రానికి "నడక దారి"

**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి సందర్భంగా పొలతల క్షేత్రానికి వెళ్లే భక్తులకు సులభ మార్గంలో వెళ్లడానికి వెల్లటూరు ప్రాంతానికి చెందిన కొద్దిమంది స్థానికులు ఓ సులభ మార్గాన్ని ఏర్పాటు చేయటం విశేషం.. .వెల్లటూరు నుండి కొత్తగిరియపల్లి గ్రామం మీదుగా క్షేత్రానికి చేరవచ్చు.. వెల్లటూరు నుండి కొత్త గిరియపల్లి గ్రామం ఒక మైల దూరం ఉంటుంది. పంట పొలాలకు వెళ్లే బాటమీదుగా పొలతల క్షేత్రం కొండ కింది వరకు చేరవచ్చు.. కొండ కింది వరకు నాలుగు కిలోమీటర్లు ఉంటుంది.. కొండ మార్గం మూడు మైళ్ళ దూరం ఉంటుంది. మొత్తం 9 మైళ్ళు లేదా 14 కిలో మీటర్ల దూరం ఉంటుంది.. దారి కనుక్కోవటానికి అక్కడక్కడ హర హర మహాదేవ,ఓంనమశ్శివాయ నీ జెండాలు పాతటం జరిగింది.. భక్తుల దాహం తీర్చడానికి అక్కడక్కడ వాటర్ ప్యాకెట్స్, బాటిల్స్ ఏర్పాటు చేశారు.. అలా నడుచుకుంటూ ఆ మల్లికార్జున్‌ని భక్తితో తలుచుకుంటూ సులభంగా ఆయన సన్నిధానానికిచేరుకోవచ్చు...భక్తులకు ఈ మార్గాన్ని సులభతరం చేయటానికి వెల్లటూరుగ్రామానికిచెందినకొప్పోలు గణపతి రెడ్డి శ్రమించడం గమనార్హం..

## ప్రొద్దుటూరు నియోజకవర్గానికి యునాని మెడికల్ కాలేజ్ మంజూరు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు నియోజకవర్గానికి యునాని మెడికల్ కళాశాల 70 కోట్ల రూపాయలతో మంజూరు అయినట్లు శాసనసభ్యులు నంద్యాల వరద రాజుల రెడ్డి తెలిపారు. యునాని మెడికల్ కళాశాల మంజూరు చేసినందుకు గాను రాష్ట్రముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కళాశాల నిర్మాణం కొరకు త్వరలో భూసేకరణ జరిపి కళాశాల నిర్మాణం మొదలుపెట్టనున్నట్లు వివరించారు.

# విద్యార్థులు మొబైల్ ఫోన్ లకు దూరంగా ఉండాలి

### ఎస్సై టి.అనిల్ కుమార్



**తంబళ్లపల్లె,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో ఎస్సై టి అనిల్ కుమార్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బాలికలు తమ భద్రత కోసం ఏర్పాటైన చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.బాలికలు టీనేజీ వయసులో ఆకర్షణలను నియంత్రించకపోతే భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలు, వాటికి సంబంధించిన కేస్ స్టడీస్, ఫోక్సోచట్టంపైఅవగాహన కల్పించారు. విద్యార్థులు చదువు ద్వారా వ్యక్తిగత స్థాయి ఎలా పెంచుకోవాలి మన ప్రవర్తన ఇతరులకు ఆదర్శంగా ఉండి తమ తల్లిదండ్రులకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులకు గురి చేయకుండా మెలగాలన్నారు.విద్యార్థులు మొబైల్ ఫోన్ లకు దూరంగా ఉండాలిని,.బాల,బాలికలు ఇన్స్టాగ్రామ్,ఫేస్బుక్,సెల్ ఫోన్ల ద్వారా జరుగుతున్న మోసాలు,గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వల్ల పిల్లల జీవితాలకు కలిగే దుష్ప్రభావాల నివారణకు ప్రభుత్వం మహిళలు, పిల్లల భద్రత కోసం శక్తి యాప్ ఉపయోగాలు, అత్యవసర సహాయ నంబర్లు1930,112,1098,గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఈ అవగాహన కార్యక్రమం ద్వారా చట్టాలపై అవగాహనతో పాటు బాధ్యతాయుతమైన ప్రవర్తన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు బి ముని కుమార్ నాయక్, శశికళ, జిఎంఎస్‌కెశివకుమారి,ఎస్ఐ నజీర్ భాష, సిబ్బంది రాఘవ, హై స్కూల్ కమిటీ చైర్మన్ శివకుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వెలుగు సంస్థ దివ్యాంగులు,సిబ్బందికి ఉచిత వైద్యసేవలు

### – హాజరైన ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ శ్యామ్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎంఎల్ఎల్ ఆసుపత్రి నందు గురువారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి వెలుగు దివ్యాంగులు మరియు సిబ్బంది హాజరయ్యారు.ఆ వైద్య శిబిరం నందు చెవి,ముక్కు,గొంతు నిపుణులు,ఆర్థోపెడిక్ సర్జన్,జనరల్ ఫిజిషియన్ వైద్యులు దివ్యాంగులకు వైద్య పరీక్షలు చేయడం జరిగింది.ఆ క్యాంపులో పాల్గొన్న బెంగుళూరు బాప్టిస్ట్ హాస్పిటల్ నందు విధులను నిర్వహిస్తున్న ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ శ్యామ్ వెలుగు ప్రత్యేక పాఠశాలకు విచ్చేసి శారీరక వికలత్వం కలిగిన దివ్యాంగులకు ఉచిత వైద్య పరీక్షలు చేసి,తగు జాగ్రత్తలను సూచించారు. అనంతరం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ శ్యాంకు,వెలుగు కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి కృతజ్ఞతలు తెలియజేసి,శాలువాతో సత్కరించి, మెమొంటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ శ్యామ్,కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ పి.లీనాకుమారి,వార్డెన్ స్వీటీ, సిబ్బంది మరియు దివ్యాంగులు పాల్గొన్నారు.



# సచివాలయ ఉద్యోగులపై పనిభారాన్ని తగ్గించాలి

■ ఒత్తిడి కారణంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఉద్యోగులు ■ జిల్లా కలెక్టర్,పీకేయం ఉడా చైర్మన్లకు వినతి పత్రం సమర్పణ



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** సచివాలయ ఉద్యోగులపై పనిభారాన్ని తగ్గించాలని, సచివాలయం ఉద్యోగి మరణానికి కారణమైన అధికారులపై చెర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌నిశాంత్‌కుమార్,పీకేఎం ఉడా చైర్మన్ సురేష్ బాబులకి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గురువారం గ్రామ,వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగరాజ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా, బి.కొత్తకోట నగర పంచాయతీలో వెల్ఫేర్ అసిస్టెంట్ సుబ్రమణ్యం అధికారుల ఒత్తిడితో ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు.ఇతనికి ఒక్కడికే 880 ఇండ్లు ఫ్యామిలీ సర్వే చేయాలని టార్గెట్ విధించడం దారుణమన్నారు.ఇతను చనిపోయాడని తెలిసిన వెంటనే అధికారులు అతని లాగిన్ నుండి ఆ టార్గెట్ ఏమి లేకుండా ఎందుకు తొలగించారని ఆ కమిషనర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలని బయటపెట్టాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయం ఉద్యోగులకు సర్వేలు, టార్గెట్లు పెట్టి,సెలవు రోజులలో కూడా పని చేయిస్తున్నారని,టార్గెట్లు పూర్తి చేయకపోతే సస్పెండ్ చేస్తామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఉద్యోగి ఒకే సమయంలో ఫ్యామిలీ సర్వే, బీఎల్ఓ విధులు,ట్యాక్స్ కలెక్షన్స్,రీ సర్వే వర్క్,క్రాప్ బుకింగ్,శానిటేషన్ తదితర పనులు పూర్తి చేయాలని టార్గెట్లు పెట్టడం,అన్ని పనులు గురించి రోజుకు రెండుసార్లు టెలీ కాన్ఫిరెన్సులు అడగడం, బెదిరించడం వలన మానసిక ఆందోళనతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలపారు.దీనిపై రాష్ట్ర ప్రభుత్వం,ఉన్నతాధికారులు స్పందించి మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు.సచివాలయం ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని,లేని పక్షంలో ఉద్యోగులందరం కలసి ఆందోళనలు ఉధృతం చేస్తామనిహెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, మునిపాలిటీ కమిటీ అధ్యక్షులు విజకుమార్ రెడ్డి,నాయకులుహరి,ఆనంద్, అనిత, భానుప్రకాష్, బావాజాన్,రవినాయక్,కిరణ్ కుమారి,శివరాజ్ కుమార్,అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.



## నేడు చల్లబసాయపల్లె గ్రామంలో ఎస్బిఐ నేచర్ సంస్థ తరుపున ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

■ ఫౌండేషన్ డైరెక్టర్ వికాస్ బాలరాజు ■ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బంగారు బాబు



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** నేడు నూరు మండల పరిధిలోని చల్లబ సాయిపల్లె గ్రామంలో ఎస్బిఐనేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్బిఐ నేచర్ ఫౌండేషన్ డైరెక్టర్ వికాస్ బాలరాజు, ప్రాజెక్టు కోఆర్డినేటర్ బంగారు బాబు , వైద్యాధికారి డాక్టర్ కే.ఆర్. ప్రభంజన్ శ్రీ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఈ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నేడు శుక్రవారం 13వ తేదీ ఉదయం 9 గంటల నుండి చల్లబసాయిపల్లె గ్రామంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి సంబంధిత వైద్య సేవలు సకాలంలో అందించాలనే ఉద్దేశంతో ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. గ్రామాల్లో కంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి ఉచిత శిబిరాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి చూపు పరీక్షలు, అవసరమైన వారికి చికిత్స, వైద్య సలహాలు అందించనున్నట్లు తెలిపారు. కంటి సమస్యలను తొలిదశలోనేగుర్తించి, తగిన చికిత్సకు మార్గనిర్దేశం చేయడమే ఈ శిబిరం ప్రధాన లక్ష్యమని వివరించారు.గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎస్బిఐ నేచర్ ఫౌండేషన్, భవిష్యత్తులో కూడా ఇలాంటి వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

# సమిష్టిగా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

▪ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ▪ టిడిపి నాయకులకు,కార్యకర్తలకు చమర్తి దిశా నిర్దేశం



**రాజంపేట,మేజర్‌న్యూస్;** పార్టీ నేతలంతా ఐక్యంగా కలిసిమెలిసి ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్నసంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు,కార్యకర్త పై ఉందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు.గురువారం నాడు పార్టీ నియోజకవర్గ కార్యాలయం నందు సిద్ధవటం మండల స్థాయి కార్యకర్తల సమీక్షా సమావేశాన్ని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ టిడిపి నాయకులు నిరంతరం ప్రజలతో మమేకమవుతూ ఉండాలన్నారు. అదేవిధంగా సూపర్ సిక్స్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని,గ్రామస్థాయిలో ప్రతి కార్యకర్త పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత తీసుకోవాలన్నారు.అదేవిధంగా ఏ స్థాయిలో ఉన్న నాయకులైన స్థానికంగా ఉన్న గ్రామ మండల కమిటీలతో కలసి పని చేయాలన్నారు.గ్రామ నాయకులు మండల నాయకులు వారితో చర్చించి వారిని కలిపేటటువంటి బాధ్యత తీసుకో వాలన్నారు.అనంతరం మండల,గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికినాయకులతో చర్చించి నాయకులకు, కార్యకర్తలకు చమర్తి జగన్ మోహన్ రాజు పలు విషయాలపై దిశా నిర్దేశం చేశారు.అదేవిధంగా పార్టీ క్రమశిక్షణ లైను అతిక్రమిస్తే ఎంతటి నాయకుడినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని చమర్తి హెచ్చరించారు.అందరూ ఐక్యంగా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, సొసైటీ చైర్మన్లు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు,గ్రామ అధ్యక్షులు కన్వీనర్లు,క్లస్టర్ ఇన్చార్జులు,పార్టీ ముఖ్య నాయకులుతదితరులుపాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, సొసైటీ చైర్మన్ దశరథ నాయుడు,రాష్ట్ర డైరెక్టర్ వీరభద్రుడు,నిత్య పూజ కోన ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్,మండల ప్రధాన కార్యదర్శి రామచంద్ర,సర్పంచ్ ప్రతాప్ నాయుడు,మండల క్లస్టర్ ఇంచార్జ్ రాజా నాయుడు,పార్లమెంటు కార్యదర్శి నాగముని రెడ్డి, మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన జవహర్ భాష, సీనియర్ నాయకులు పాలకొండయ్య, ప్రసాద్ నాయుడు,జగదీష్ రెడ్డి, శంకర్‌రెడ్డి,సంజీవరెడ్డి,బాల్‌రెడ్డి,నరసిం హారెడ్డి, పిచ్చిరెడ్డి సుబ్బారెడ్డి,గంజి సుబ్బారాయుడు, మల్లు వెంకట సుబ్బారెడ్డి,బీసీ నాయకుల సుబ్బయ్య యాదవ్,పార్ల రమణ,జడ్చర్ల శీను,నగేష్ నాయుడు ,శ్రీనివాసులునాయుడు,పుట్ట బాబు,కాడే చెంచయ్య నాయుడు,ఓబులేసు సుబ్బరాయుడు, సామా శ్రీనివాసులు,బొడిచెర్ల శ్రీనివాసులు,లింగంపల్లి వెంకటేశ్వర లింగంపల్లి వెంకటేశ్వర్లు,రాంప్రసాద్, తదితరులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# వైభవంగా ఛాయదేవి, సంధ్యాదేవి సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి కళ్యాణం



**సిద్దవటం, మేజర్ న్యూస్** : మండలంలోని కనుమలోల్లి గ్రామ సమీపాన వెలసిన శ్రీ ఉమాదేవి సమేత నీలకంటేశ్వర స్వామి ఆలయం ఆవరణంలో ఉన్నఛాయదేవి, సంధ్యాదేవి సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి కళ్యాణం గురువారంవైభవోపేతంగాజరిగింది.సూర్యనారాయణస్వామి ప్రథంవార్షికో త్స వంసందర్భంగాస్వామి వారికి గణపతి పూజ, కలిశిస్థాపన, కంకణధారణ, జీలకర్ర బెల్లం, మాంగళ్యధారణ, ముత్యాలతలంబ్రాలు, బ్రహ్మ ముళ్ళు వంటి పూజకార్యక్రమాలనుఆలయ ప్రధానఅర్చకులు, చైతన్యశర్మ,నిర్వహించి వేద మంత్రాలతోస్వామికళ్యాణంనిర్వహించారు.ఆలయనిర్వాహకులు సోమా బాబు భక్తులకు తీర్థప్రసాదాలు,మధ్యాహ్నంఅన్నదానకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో శివాలయం ఉత్సవాలపై సమీక్ష



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వర ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రొద్దుటూరు డివిజన్ ఏ.ఎస్.పి. యు.విభు కృష్ణ, ప్రొద్దుటూరు మున్సిపల్ కమీషనరు చింతా రవి చంద్రా రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధి కారి కే.వి రమణ, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యులు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికి శివరాత్రి ఉత్సవముల ఏర్పాట్ల వివరాలను తెలిపారు. ప్రొద్దుటూరు డివిజన్ ఏ.ఎస్.పి. యు.విభు కృష్ణ ఉత్సవాల యొక్క భద్రత, భక్తులకు ఎటువంటి అసౌకర్యములు లేకుండా చూసుకోవడం, మున్సిపల్ కమీషనరు చింత రవిచంద్రారెడ్డి శానిటేషన్ గురించి శుభ్రత గురించి ఎటువంటి సమస్యలకు తావు లేకుండా ప్రోటోకాల్ ప్రకారం చూసుకొను విషయములను తెలియచేశారు. అలాగే శివరాత్రి ఉత్సవముల గురించి అభివృద్ధి గురించి పాలకమండలి సభ్యుల సమావేశం నిర్వహించారు.

# పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

▪ కోల్డ్ స్టోరేజ్ తెలిస్తే రైతుకు మరింత మేలు జరుగుతుంది ▪ మీడియా సమావేశంలో వైసిపి నాయకులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** రైతుల పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, కోల్డ్ స్టోరేజ్ యూనిట్ ప్రారంభిస్తే రైతులకు మరింత మేలుజరుగుతుందనివైసీపీనాయకులు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో శనగ పంట కోతకు ముందే కొను గోలుకేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి టమోటా, ఉల్లి ధరలు గణనీయంగా తగ్గిపోవడం జరిగిందన్నారు. జిల్లాలో 20వేల ఎకరాలలో ఉల్లి రైతులు నష్టపోతే 13వేల ఎకరాలకు మాత్రమే అందించడం జరిగిందని మిగిలిన వారికి వెంటనే అందించే విధంగా పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి ప్రయత్నించాలన్నారు. పులివెందుల అభివృద్ధి కోసం కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డికృషి చేశారన్నారు.అలాగేప్రస్తుతం పార్లమెం టులోనూ, కేంద్ర మంత్రులతోను మాట్లాడి జిల్లా అభివృద్ధి కోసం ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికైనా బీటక్ రవి ఆరోపణలు మాని పులివెందుల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, వైసీపీ పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, వైసీపీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,, నూర్ భాషా సంఘం మాజీ అధ్యక్షులు ఓతురు రసూల్ పట్టణ ఉపాధ్యక్షుడు కిషోర్, రాజశేఖర్ రెడ్డి, కోఆప్షన్ మెంబర్ చంద్రమౌళి రవికుమార్ కౌశల్ రాజశేఖర్ రెడ్డి కనక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అక్షర బాలికల కళాశాల విడ్కోలు సమావేశం

▪ ముఖ్య అతిథులుగా పాల్గొన్న జడ్పీటీసీ లతారెడ్డి, మాజీ సర్పంచ్ ఉమాదేవి ▪ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి




**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక అక్షర బాలికల జూనియర్ కళాశాల విడ్కోలు సమావేశాన్ని కరస్పాండెంట్ భూమిరెడ్డి విజయభారతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ విడ్కోలు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల జడ్పీటీసీ సభ్యురాలు మారెడ్డి లతారెడ్డి, మాజీ సర్పంచ్ భూమిరెడ్డి ఉమాదేవి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యారంగంలో సమూల మార్పులు చేస్తోందని, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి, విజయాలను సొంతం చేసుకోవాల న్నారు. దీనికి కళాశాల స్థాయి నుంచే ఒక ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మహిళలు చదవడం ద్వారా ఇంట్లో పాటు దేశా, రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యే అవకాశం ఉంటుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రానించేందుకు చదువుతోనే సాధ్యమని వెల్లడించారు. విధ్యార్థినిల వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి. అనంతరం మంచి ప్రతిభ చూపిన విద్యార్థినిలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కుళాయమ్మ, సిడిపిఓ వి.సునీత, బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి పి.సుష్మా తదితరులు పాల్గొన్నారు.




# ఇంటి పన్ను వసూళ్లను 100 శాతం పూర్తి చేయాలి

డిడిఓ వెంకట శేషయ్య

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలోని అన్ని పంచాయతీల సిబ్బంది పన్ను వసూలు లక్ష్యాలను పూర్తి చేయాలని బద్వేల్ డివిజనల్ డెవలప్మెంట్ అధికారి వెంకట శేషయ్య పేర్కొన్నారు. గురువారం ఆయన మండలంలోని రంగసముద్రం, పోరుమామిళ్ల పంచాయతీలలో పర్యటించారు. ఆయా పంచాయతీల సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేసేందుకు పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది కృషి చేయాలన్నారు. ఇంటి పన్ను వసూళ్లను 100% పూర్తి చేయాలని తెలిపారు. రంగసముద్రం, పోరుమామిళ్ల పంచాయతీలో 5 టీములను ఏర్పాటు చేసి పన్ను వసూలు చేపడుతున్నామన్నారు. పోరుమామిళ్ల -3 సచివాలయమును పరిశీలించి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను అడిగి తెలుసుకున్నారు. సర్వేలతోపాటు ఇంటి పన్ను వసూలు కూడా పంచాయతీకి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి, ఇన్చార్జి ఈవో ఖాసిం పీరా తదితరులు పాల్గొన్నారు



# ప్రొద్దుటూరు వాసులకు అందుబాటులో సంజీవిని క్లినిక్

**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ :** ప్రొద్దుటూరు వాసులకు అందుబాటులో వుండేలా స్థానిక కొర్రపాడు రోడ్డు లోని శివ శంకర షాపింగ్ మాల్ నందు సంజీవని స్పైరో కేర్ అండ్ చిరోపతిక్ క్లినిక్ ఏర్పాటు చేశామని డాక్టర్ షేక్ ఇజాజ్ మహ్మద్ తెలిపారు. గురువారం ఆయన శివశంకర షాపింగ్ మాల్ రూమ్ నెంబర్ 16 లో ఏర్పాటు చేసిన క్లినిక్‌ని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం ప్రారంభించారు. అనంతరం డాక్టర్ ఇజాజ్ మహ్మద్ మాట్లాడుతూ తాను గత 5 సంవత్సరాలుగా ప్రజలకు నడుము నొప్పి, మోకాళ్ళనొప్పి, మెడనొప్పి, సయాటికా, భుజం నొప్పి, స్లిప్ డిస్క్, డిస్క్ బల్జ, ప్రోలాప్స్ అన్ని రకముల వెన్నుముక సమస్యలకు చికిత్స అందిస్తున్నానని వివరించారు. ప్రొద్దుటూరు ప్రజలు కడపలో చికిత్స పొందేవారని, వారి సౌకర్యార్ధం ప్రొద్దుటూరులో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 2 వరకు కడపలో సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటలవరకుకడపలోఅం దుబాటులో వుంటానని, ప్రజలుసద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక శ్రీరాముల పేట వీధిలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో గురువారం స్వామి దయానంద సరస్వతి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ దయానంద సరస్వతి భారత దేశంలోనే గొప్ప సంఘ సంస్కర్త, ఆధ్యాత్మిక నాయకుడు మరియు ఆర్య సమాజ స్థాపకుడిగా పేరు గాంచారని, భారత స్వాతంత్ర ఉద్యమానికి ప్రేరణ కలిగించిన వారిలో ఒకరని కొనియాడారు. అలాగే ఈ సందర్భంగా ఎన్ టి ఆర్ వైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆయన 1875 లో ఆర్య సమాజం స్థాపించి "బ్యాక్ టు వేదాస్" అనే నినాదంతో విగ్రహారాధన, జాతి వివక్ష , బాల్య వివాహాల వంటి ఆచారాలను వ్యతిరేకించి హిందూ సమాజంలో సంస్కరణల కోసం కృషి చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పంజగల మధుసూదన్ బాబు, సంస్కృత అధ్యాపకుడు రమణ, షేక్షావల్లి, శ్రీనివాసులు స్వామి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్య కొండ మహా శివునికి రుద్రాక్ష మాల వితరణ



**తంబళ్లపల్లె, మేజర్న్యూస్ :** మల్లయ్య కొండ మహాశివునికి కళాకారుల మండలి సంఘ సభ్యుడు చిటికి శివరాంరెడ్డి కాశీ విశ్వనాధుని రుద్రాక్ష మాలను మల్లయ్య కొండ మహాశివునికి వితరణగా అందజేశారు. అదేవిధంగా మహాశివరాత్రి పర్వదినాన పదివేల మందికి రుద్రాక్ష మాలలు వితరణ చేయనున్నట్లు చెప్పారు. స్వామివారికి రుద్రాక్ష మాల వితరణ చేసిన శివరాంరెడ్డిని ఆలయ రికార్డ్ అసిస్టెంట్ కొండకిట్ట, అర్చకులు మల్లికార్జున స్వామి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఈశ్వర, సహదేవ, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని పునర్ నిర్మించాలి

కలెక్టర్‌కు వినతి



**పుల్లంపేట,మేజర్ న్యూస్;** పుల్లంపేట మండలంలో శిథిలావస్థకు చేరుకున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పునర్నిర్మించాలని కోరుతూ పుల్లంపేట మండల ఇంచార్జ్ కాపర్ల చంద్రశేఖర్ నాయుడు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేస్తూ వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ కార్యాలయం బ్రిటిష్ పాలనలో నుండి సబ్ రిజిస్టర్ కార్యాలయం ప్రజలకు కీలక సేవలు అందించిందన్నారు. ప్రస్తుతం భవనం పాడుబడి శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాబట్టి పాత భవనాన్ని తొలగించి నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనం నిర్మాణానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని పుల్లంపేట ప్రజల తరఫున కలెక్టర్‌ను కోరారు.

# ప్రైవేట్ పాఠశాలలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

– సమగ్ర శిక్షా ఏపీసీ డాక్టర్ నున్నా అనూరాధ



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** విద్యా హక్కు చట్టం – 2009 సెక్షన్ 12(1)(సి) ప్రకారం 20262027 విద్యాసంవత్సరానికి 1వ తరగతిలో 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించుటకు జిల్లాలోని ప్రతి ప్రైవేట్ అన్ఎయిడెడ్ పాఠశాల ఈ నెల 16వ తేదీలోపు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ పూర్తిచేయాలని జిల్లా సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ నున్నా అనూరాధ తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పాఠశాల విద్యా కమిషనర్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ విధానం గురించి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీసీ మాట్లాడుతూ 2026 – 2027 విద్యాసంవత్సరానికి 1వ తరగతిలో ఉచిత ప్రవేశాల కోసం ఈ నెల 20వ తేదీ నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నందున ప్రతి ప్రైవేట్ అన్ఎయిడెడ్ పాఠశాల ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో ప్రస్తుత విద్యాసంవత్సరంలో 1వ తరగతిలో చదువుతున్న విద్యార్థుల యథార్థ సంఖ్యను నమోదు చేయాలని సూచించారు. అలాగే పాఠశాల రికగ్నిషన్ సర్టిఫికేట్ ప్రతిని అప్లోడ్ చేయాలని తెలిపారు. ఆర్టీఈ 12(1)(సి) కింద గత నాలుగు విద్యాసంవత్సరాల్లో ఎంతమంది విద్యార్థులు ప్రవేశం పొందారు, ప్రస్తుతం ఎంతమంది చదువుతున్నారనే వివరాలను కూడా నమోదు చేయాలని సూచించారు. వివరాల నమోదులో ఎటువంటి ఆలస్యం చేయరాదని, తప్పుడు సమాచారం నమోదు చేసినపాఠశాలలపైచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో తిరుపాల్ నాయక్, సమగ్ర శిక్షా సీఎంఓ మరియు ఆర్టీఈ 12(1)(సి) జిల్లా నోడల్ అధికారి కరుణాకర్, మండల విద్యాశాఖాధికారులు ప్రభాకర్ రెడ్డి, రాజగోపాల్ ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్‌లో దువ్వూరుమండల వాసికి స్వర్ణ పతకం

– రవిశంకర్‌కు పలువురు అభినందనలు

**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని భీమునిపాడు గ్రామానికి చెందిన గొడ్లవీటి రవిశంకర్ జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో తన సత్తా చాటారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఘజియాబాద్ జిల్లా మోదీనగర్‌లో ఈ నెల 4 నుండి 14 వ తేదీ వరకు జరిగిన నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఆయన అద్భుత ప్రదర్శన కనబరిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లో రవిశంకర్ స్నాచ్ విభాగంలో 140 కేజీలు, క్లీన్ అండ్ జెర్క్ విభాగంలో182 కేజీలు ఎత్తి జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. పతక ప్రదానోత్సవంలో పోటీ నిర్వాహకులు రవిశంకర్ ప్రతిభను కొనియాడుతూ గోల్డ్ మెడల్‌ను అందజేశారు. దువ్వూరు మండల పరిధిలోనిభీమునిపాడు గ్రామానికి చెందిన గొడ్లవీటి సుబ్బ రాయుడు, రామలక్ష్మమ్మ దంపతుల కుమారుడైన రవిశంకర్ గతంలో కూడా అనేక పథకాలు సాధించారని గ్రామస్తులు గర్వంగా చెబుతున్నారు. రవిశంకర్ సాధించిన ఈ ఘనత తో దువ్వూరు మండల వ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది. పలువురు రాజకీయ నాయకులు, మేధావులు గ్రామ ప్రజలు ఆయనను అభినందిస్తూ, భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.



# లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తాం : సిఐటియు, ఎఐటియుసి

– దేశవ్యాప్త సమ్మెళ భాగంగా పులివెందుల ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం

**పులివెందుల మేజర్న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన లేబర్ కోడ్ల అమలు ప్రక్రియ రద్దు చేయాలని కనీస వేతనం 26వేల రూపాయలుఇవ్వాలని,స్కీంవర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్వాడి ఆశా వర్కర్లకు ఈఎస్ఐ , పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఉపాధి హామీచట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలు ఉపసంకరించుకోవాలని సిఐటియు పులివెందుల ఏరియా కార్యదర్శి గఫూర్, సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు, అంగన్వాడి వర్కర్స్ సిఐటియు పులివెందుల ఏరియా కార్యదర్శి సలీమా డిమాండ్ చేశారు గురువారం స్థానిక పులివెందుల సిఐటియు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంనిర్వహించడంజరిగింది. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక,ఉద్యోగవ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని విమర్శించారు. కార్పొరేట్ల సేవలో నిమగ్నమైన కేంద్ర ప్రభుత్వం కష్టజీవులకు, కార్మికులకు నష్టం చేకూర్చేలా కొత్తగా 4 లేబర్ కోడ్లను ప్రవేశపెట్టిందని, ఇవి అమలు జరిగితే కనీస వేతనాలు, ఉద్యోగభద్రతకైప్రశ్నించేహక్కు కూడా కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్రోద్యమ కాలం నాటి చట్టాలను రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకోవడం దుర్మార్గమైన చర్యని అన్నారు. గ్రామీణ పేదలకు ఎంతో ఆర్థిక ఆసరాగా ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని



నిర్వీర్యంచేసేందుకుకేంద్రప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఈ ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కార్మికవర్గంకష్టజీవులుఅంగీకరించరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు సుధా, మమత, స్రవంతి, సిపిఐ వేముల మండల కార్యదర్శి చాంద్ భాష ,రైతు సంఘం పులివెందుల ఏరియా కన్వీనర్ మల్లికార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలను ఆదుకోవడం కూటమి ప్రభుత్వం లక్ష్యం

– రితీష్ రెడ్డి నాయకత్వంలో పేదలకు అన్యాయం జరగదు – పేదలకు అండగా ఉంటా టిడిపి సీనియర్ నాయకులు జీవీ సుబ్బారెడ్డి

**బద్వేల్ మేజర్న్యూస్ :** నిరుపేదలను ఆదుకోవడం కూటమి. ప్రభుత్వం లక్ష్యం అనిపేదలకు అండగా ఉంటాఅని టిడిపి సీనియర్ నాయకులు జీవీ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజుల కిందటబద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరి కొట్టాల దగ్గర చెన్నంపల్లిసర్వేనెంబర్ 958 /2లో గతంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణం కొరకు ఇంటి పట్టాలుమంజూరుచేశారు. ప్రస్తుతంబద్వేల్ రెవెన్యూ అధికారులు ఇంటి పట్టాలు రద్దు చేశామంటూ అక్కడ చేపట్టింది తొలగించిన విషయం తెలుసుకున్న సీనియర్ టిడిపి నాయకుడు జీవి సుబ్బారెడ్డి




రెవెన్యూ అధికారులు తొలగించిన స్థలాన్ని పరిశీలిస్తుశీ డగ ఇంటి పట్టాలు పొందిన నిరుపేదలు ఆయన వద్ద వారి బాధను వెళ్ళిబో చ్చుకోగా పట్టాలు పొందిన అర్హులైన పేదలకు న్యాయం చేస్తామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జి వి సుబ్బారెడ్డి తెలిపారు పేదలకు ఆపరేషన్ పట్టాల కింద మంజూరు చేసిన విషయం అధిష్టానంతొ చర్చించిన్యాయం చేస్తామని తెలిపారు పేదలు ఎవరు కి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నంతవరకు అన్యాయం జరగదని పేదల పక్షాన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు అర్హులైన వారు తమపట్టాలను తీసుకొని వస్తే అధికారుల దగ్గరికి వెళ్లి నిజాయితీగా అర్హత కలిగిన వాళ్ళకి పట్టాలందే విధంగా తెలుగుదేశం పార్టీ బద్వేల్ ఇంచార్జ్ రితేష్ రెడ్డి ఆదేశాల మేరకు కృషి చేస్తామని తెలిపారు ఈ విషయంలో అర్హులు ఎవరు ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని వాస్తవంగా అర్హతలు కలిగిన వారికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు

# పీలేరులో పెట్టి చాకిరి నిర్మూలనపై పోస్టర్ ,కరపత్రముల ఆవిష్కరణ



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు మండలం వెట్టిచాకరి విమోచన కొయి లేషన్ వివి సి వారి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వెట్టి చాకిరి నిర్మూలన పై అవగాహన కార్యక్ర మాల్లో భాగంగా గురువారం పీలేరు క్రాస్ రోడ్ లో గాంధీ విగ్రహం ముందు వెట్టిచాకిరి నిర్మూలనపై పోస్టర్లు మరియు కరపత్రములు మండల విద్యాశాఖ సిబ్బంది మురళీధర్ మండల వైద్యశాఖ సిబ్బంది రాజమణి, లేబర్ ఆఫీసర్ జగదీష్ ఆధ్వర్యంలో పీలేరులో ఉన్నటువంటి బేకరీలు మరియు షాపులు, సందర్శించి బాల కార్మికులు ఎవరైనా పనిచేస్తున్నారా వెట్టిచాకిరి కింద ఎవరైనా పనిచేస్తున్నారా ఆరాతీశారు షాపు యజమానులకు వెల్డింగ్ షాపింగ్, మెకానిక్ షాపులు,బట్టలషాపులు , హోటల్లు లలో వెట్టిచాకిరి నిర్మూలన పైన చట్టాల పైన అవగాహన కల్పించడం జరిగింది. 18 సంవత్సరాల కింద తక్కువ వయస్సు ఉన్న వారి వద్ద పనులు చేయిస్తే దాన్ని వెటి? చాకిరి అంటారని లేబర్ ఆఫీసర్ తెలిపారు.అన్నమయ్య జిల్లా వెట్టిచాకిరి విమోచన కొలియేషన్ జిల్లా కన్వీనర్ పోర్డ్ లలితమ్మ ఆదేశాల మేరకు వెట్టి చాకిరి కొయిలేషన్ సభ్యులు మరియు గ్రేట్ విజన్ సొసైటీ జి వి యస్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జి వి సుబ్రహ్మణ్యం బాబు పీలేరు లేబర్ ఆఫీసర్ జగదీష్ మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ గట్టప్ప మొదలగువారు పట్టణంలోని షాపుల్లో సం దర్శించి అక్కడ పని చేస్తున్నటువంటి కార్మికులకు వెట్టి చాకిరి నిర్మూలన చట్టం గురించి అవగాహన కల్పించారు. అదే విధంగా అక్కడ పనిచేస్తున్న కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి వివరించడం జరిగింది కార్మిక గుర్తింపు కార్డుల ప్రాధాన్యత గురించి వివరించి ప్రతి ఒక్కరు గుర్తింపు కార్డులు కలిగి ఉండాలని తెలియజేశారు అదే విధంగా ప్రభుత్వం అంది స్తున్నటువంటి వివిధ సంక్షేమ పథకాలు పొందాలంటే కలిగి ఉండాల్సిన అర్హతలు గురించి వివరించడం జరిగింది ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న కార్మికులను వాళ్ళ పనిగంటలు మరియు వారికి ఇస్తున్నటువంటి వేతనాల గురించి వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అంతేకాకుండా అక్కడ యజమానులకు నెలవారి లేదా వారం వారి వేతనాలు చెల్లించే క్రమంలో సంబంధించిన రికార్డులు నిర్వహించాలని లేబర్ ఆఫీసర్ జగదీష్ , రెడ్డి ముని దినేష్ షాప్ యజమానులు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా అక్కడ పనిచేస్తున్న కార్మికులకు ఆ యజమానులు బాధ్యత తీసుకొని ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులు అందేటట్లు చూడాలని తెలిపారు ఈ కార్యక్ర మంలో అన్నమయ్య జిల్లా వెట్టి చాకిరి విమోచన కోయిలేషన్ సభ్యులు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు శివనాగమనమ్మ, వాణి, రేగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,ఐ సి డి ఎస్ ఉమాదేవి , ఇంటలిజెన్స్ డిపార్ట్మెంట్ రమేష్ , పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ చేపట్టిన రణభేరి 2 కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : రాష్ట్ర కార్యదర్శి షేక్ జాబిర్




**కేవి పల్లి మేజర్‌న్యూస్ :** పి ఆర్సి, ఐఆర్ ,డిఏ ల కొరకు ఫిబ్రవరి 17న చలో విజయవాడ కార్యక్రమం సన్నాహక సమావేశం గురువారం పీలేరు డివిజన్ యుటిఎఫ్ ఆఫీసు నందు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు బి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి షేక్ జాబిర్ , అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి టి . హేమలత ,ఆర్థిక కార్యదర్శి భాస్కర్ రెడ్డి హాజరు కావడం జరిగింది.ఫిబ్రవరి 17న రణభేరి 2. చలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపులో భాగంగా ఈ సమావేశం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి జాబిర్ మాట్లాడుతూ 12వ పిఆర్సి కమిషన్ నియమించాలి, 29 శాతం ఐ ఆర్ ప్రకటించాలి, పెండింగ్ ఉన్న మూడు డీఏలను మంజూరు చేయాలి, 2003 డీఎస్సీ వారికి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 57 అమలు చేయాలి, ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన 30 వేల కోట్ల బకాయిలను చెల్లించాలి పదవీ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయుల వారికి చెల్లించాల్సిన బెనిఫిట్స్ సత్వరమే చెల్లించాలి,ఏళ్ల తరబడి పెండింగ్ ఉన్న మెడికల్ రియంబర్స్మెంట్ చెల్లించాలి,సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్ సత్వరమే విడుదల చేయాలిఅని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. పై డిమాండ్ల కోసం ఈనెల 17 వ తేదీ చేపట్టినరణభేరి 2చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నమయ్య జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.చంద్రశేఖర్, టి.హేమలత కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కోశాధికారి బాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దావుద్దీన్ , జిల్లా మహిళా కన్వీనర్ శిరీష, జిల్లా ఆడిట్ మెంబర్ అఫ్రోజ్ ఆలి ,మోడల్ స్కూల్ రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్,కె.వి.పల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటరమణ రెడ్డి ,ఉదయ కిరణ్ ,కలకడ మండల ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్ భాష, రిటైర్డ్ హెడ్మాస్టర్ చెంగల్ రాయుడు, ఉపాధ్యాయులు వెంకటరమణ,పీరయ్య, ప్రభాకర, పి.విజయ కుమార్, కె.విజయ్కుమార్, ఆదినారా యణ, ఈశ్వర ప్రసాద్ ,రఫీ, నాగభూషణం, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే నిర్వహిస్తున్న సచివాలయం సిబ్బందికి సహకరించండి




**పులివెందుల మేజర్ న్యూస్:** యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే నిర్వహిస్తున్న సచివాలయం సిబ్బందికి వార్డుల్లోని ప్రజలు సర్వేకి అవసరమైన ఆధార్ కార్డులు,క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్, ఆధారకు లింక్ అయిన ఫోను, దగ్గర ఉంచుకుంటే సర్వే కొంచెం సులభతరం అవుతుంది. కావలసిన సర్టిఫికెట్లు అప్పటికప్పుడు వెతుకుతూ ఉంటే సర్వే నిర్వహించడం ఇబ్బందిగా ఉంటుంది. అసలే సర్వర్ సమస్యల వలన తెల్లవారుజాము నుండి సర్వర్ వచ్చినంత వరకు సర్వీస్ చేస్తూ మరియు రోజువారి విధి నిర్వహ ణలో పనులు చేసుకుంటూ చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం సా యం కాలం అని తేడా లేకుండా వార్డులోని ప్రజల ఇళ్ల దగ్గరికి వెళ్తూ సర్వే చేస్తున్నారు. సచివాలయ మహిళా సిబ్బంది తెల్లవారు జామునే ఒకవైపు ఇంటి పనులు నిర్వహించుకుని, సర్వే కోసం బయలుదేరి మరల సచివాలయ ప్రారంభ సమయానికి వెళ్లి దినచర్యలో భాగంగా ఆఫీస్ పనులు చేసుకొని సాయంకాలం వార్డులోని ప్రజల దగ్గరికి వెళ్లి నిర్వహిస్తూ చాలా కష్టాలు పడు తున్నారు. సర్వర్ సమస్యల వలన సర్వర్ ఏ సమయంలో వస్తే ఆ సమయంలో వార్డు లలోని ప్రజల దగ్గరికి పరిగెడుతూ పనిచేస్తున్నారు. కావున ప్రజలు అన్ని రకాల సర్టిఫికెట్లు దగ్గర పెట్టుకొని రెడీగాఉంటేసర్వే కొంచెం సులభతరం అవుతుంది. సిబ్బంది తక్కువగా ఉన్నచోట్ల పనిచేసే వారు పని ఒత్తిడి తట్టుకోలేక మానసిక పరిస్థితి దెబ్బతిని చాలా ఇబ్బందులకు గురవుతున్నట్లు సమాచారం.

# డార్విన్ జయంతి సందర్భంగా సహజ వ్యవసాయానికి శాస్త్రీయ ఆధారం గుర్తింపు

**పీలేరు మేజర్‌న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త చార్ల్స్ డార్విన్ జయంతి (ఫిబ్రవరి 12, 1809) సందర్భంగా ఆయన ప్రతిపాదించిన “నేచురల్ సెలెక్షన్” సిద్ధాంతం ప్రకృతి వ్యవసా యానికి శాస్త్రీయ పునాది అని ప్రకృతి వ్యవసాయ నిపుణుడు బోదేషా వలి పేర్కొన్నారు.డార్విన్ జీవుల పరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తూ “సర్వైవల్ ఆఫ్ ది ఫిట్టెస్ట్” అనే భావనను ప్రపంచానికి పరిచయం చేశారు. ప్రకృతికి అనుగుణంగా మారిన జీవులే నిలబడతాయని ఆయన వివరించారు. ఇదే సూత్రం సహజ వ్యవసాయ విధానాలకు వర్తిస్తుం దని బోదేషా వలి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “డార్విన్ జయంతి రోజు మనం గుర్తుంచుకోవాల్సింది ప్రకృతి సమతౌల్యం. స్థానిక విత్తనాలు,జీవవైవిధ్యం, నేలలోని సూక్ష్మజీ వులుఇవేపంటలఆరోగ్యానికిఆధారం. రసాయనాల కంటే ప్రకృతి పద్ధతులే స్థిరమైన వ్యవసాయానికి మార్గం” అని అన్నారు.డార్విన్ జీవ వైవిధ్యానికి ఇచ్చిన ప్రాధాన్యత సహజ వ్యవ సాయంలోకూడా ప్రతిఫలిస్తుందని, మిశ్రమ పంటలు, జీవామృతం వంటి పశువుల ఆధారిత ఇన్పుట్లు, నేల సజీవత్వాన్ని కాపాడే విధానాలు రైతులకు దీర్ఘకాల ప్రయోజనాలనుఅందిస్తాయనిఆయన వివరిం చారు.“ప్రకృతితననియమాలప్రకారం పనిచేస్తుంది. మనం ప్రకృతితో కలిసి సాగు చేయాలి గాని, దానికి వ్యతిరేకంగా కాదు” అని, డార్విన్ జయంతి సందర్భంగా సహజ వ్యవసాయంపై అవగాహన పెంపు అవసరమని బోధిషా వలి పేర్కొన్నారు.



# ముస్తాబవుతున్న శైవ క్షేత్రాలు

**తొండూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని బోడివారిపల్లె శ్రీ గవిలింగేశ్వర స్వామి ఉదవగండ్ల సమీపంలోని కన్యాకలచెలిమి మల్లెల దేవరకోన శైవ క్షేత్రలు శివరాత్రి కి ముస్తాబు చేసుకుంటున్నాయి. ఈసందర్భంగా ఆలయ అర్చకులుమాట్లాడుతూ శివరాత్రి పండుగ పురస్కరించుకొని ఉదయంశివునికి అభిషేకంఅలాగే పార్వతి దేవి అమ్మవారికి అభిషేక కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుంది. అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. శివరాత్రి జాగరణ సందర్బంగా శైవ క్షేత్రాలలో కోలాటం. అలాగే వివిధ కార్యక్రమలు కన్నుల పండుగ గా నిర్వహించడం జరుగుతుంది. అలాగే ప్రతి ఒక్కరు శివునిదర్శించి శివానుగ్రహం పొందాలని అర్చకులు తెలియజేసారు. ప్రతి ఒక్కరు విరివిగా సహాయ సహకారాలు అందించవచ్చు.

# పిందె కట్టని మామిడి పూత

**తొండూరు మేజర్‌న్యూస్** : మండలంలో మామిడి చెట్లకు పూతలు విరబూ సిన పూతలు చూసి మామిడి రైతులు ఈ ఏడాది పంట దిగుబడి ఆశాజ నకంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్న ఇంతవరకు చెట్లలో పిందె కట్టలేదని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారుः మండలంలోని మామిడి తోటలను ఉద్యాన అధికారులు పరిశీలించి మామిడి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని కోరుతున్నారు. పలువురు మామిడి వ్యాపా రులు అన్నిచోట్ల పూత విరబూసిందని మొత్తం పంట ఒకేసారి వస్తుందని దీంతో ధరలు ఆశాజనకంగా ఉండవని అతి తక్కువ ధరకే వ్యాపారులు మామిడి చెట్లు అడుగుతున్నారని చెట్లకు విరబూసిన పూత కాయలుగా మారుతుందా లేదా అని రైతులలో ఆందోళన నెలకొంది. ఇప్పటికైనా ఉద్యాన అధికారులు స్పందించి మండల వ్యాప్తంగా ఉన్నటువంటి మామిడి తోటలను పరిశీలించి రైతులకు పంట దిగుబడి బాగా వచ్చే విధంగా సల హాలు,సూచనలు ఇవ్వాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# ఫ్రీహోల్డ్ పేరుతో ఆడుకుంటున్న కూటమి సర్కార్

**తొండూరు మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమిసర్కార్ ఏర్పడిన తర్వాత వివిధ రకాల సాకులతో లక్షలాది ఎకరాలను నిషేధిత జాబితాలో ఉంచింది. ప్రభుత్వం ఏర్పడిన 20 నెలలైంది. వైసిపి ప్రభుత్వం భూ దోపిడీకి పాల్పడిం దని అనుమానిస్తుంటే,దానిపై ఈపాటికి నెగ్గు తేల్చి ఉండాలిः అలాగని ఆ పని చేయలేదుः అధికారులకి వచ్చి రాగానే ప్రైవేట్ భూముల్ని కూడా ఫ్రీహోల్డ్ జాబితాలో వేసింది. దీంతో క్రయవిక్రయాలు ఆగిపోయాయిः మరోవైపు ఫ్రీహోల్డ్ భూములపై తీవ్ర జాప్యాన్ని ప్రదర్శిస్తున్న రెవెన్యూ అధికారులపై సీఎం చంద్రబాబు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నట్లుగా తరచూ ప్రభుత్వ అనుకూల మీడియాలో వార్తలు చూస్తుంటాం నెలలోపు సమస్య లన్నీ పరిష్కరించి,ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారుల్ని ఆదేశించినట్లు రెండువేల క్రితం నుంచి పలుమార్లు వింటూ ఉన్నాం ఫ్రీహోల్డ్ గడువు ముగిసిన నేపథ్యంలో మరొసారి నెలపాటు కొనసాగిస్తూ రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ ఉత్తర్వులు ఇచ్చారు. ఇలా గడువు ముసినప్పుడల్లా పొడిగిస్తూ పోవడం చంద్రబాబు సర్కార్ కు సరదాగా మరిందని ముఖ్యంగా రైతులు మండిపడుతున్నారు

# పీలేరు లోకార్మికులకు సమ్మెను విజయవంతం

**కేవి పల్లి మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా పీలేరులో సమ్మెను విజయ వంతం చేయాలని కార్మికుల కర్షకుల ఐక్యత కోసం లేబర్ కోట్లు ఉలింగట్ట అవినీతి కోసం నరేంద్ర మోడీ పెట్టుబడుదారులకు కొమ్ము కోస్తున్నాడు కార్మికుల ఐక్య సమ్మెతో పనులు నిలిచిపోయాయి. కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ కార్మిక వర్గం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చింది. అదేవిధంగా కార్మిక సంఘాలన్నీ ఏకమై గురువారం దేశవ్యాప్తంగా సమ్మె జరగడం జరపడం జరిగినది .అదేవిధంగా నాలుగు కోట్లు మాకొద్దు పాత పద్ధతిలో అమలు చేయాలనిపీలేరునియోజకవర్గంలోఆందోళన కార్యక్రమం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి కే నరసింహులు ఆయాల జిల్లా కార్యదర్శి డి యశోదమ్మ వెంకటరత్నము నీలావతి వెంకటేశు కవిత శ్రీదేవి సంధ్య సుమతి తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు .కార్మిక వర్గానికి ప్రభుత్వం అన్ని రంగాలు ఈరోజు ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలను విరుద్ధంగా పాత పద్ధతి చట్టాలు కావాలని డిమాండ్ చేశారు.



# మదనపల్లెలో సార్వత్రిక సమ్మె విజయవంతం

– పట్టణంలో రెపరెపలాడిన ఎర్రజెండాలు – లేబర్ కోడ్స్ రద్దు చేయాలంటూ నినదించిన కార్మిక వర్గాలు




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** కార్మికుల పొట్ట కొట్టే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా గురువారం చేపట్టిన సార్వత్రిక సమ్మె అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లె పట్టణంలో విజయవంతమైంది.కార్మిక వర్గాలైన అంగన్వాడి,ఆశా వర్కర్స్,మున్సిపల్ వర్కర్స్,పంచాయతీ కార్మికులు, మిడ్ డే మీల్స్ నిర్వాహకులు,ఆటో యూనియన్ నాయకులు,ట్రాన్స్ కో ఉద్యోగులు తదితరులు ఈ సమ్మెలో భాగస్వామ్యమై హక్కులను,డిమాండ్లను నినదించారు.మదనపల్లె తహసిల్దార్ కార్యాలయం నుంచి సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన సార్వత్రిక సమ్మె ర్యాలీ బెంగళూరు రోడ్డు,ఆనిబిసెంట్ సర్కిల్,మల్లికార్జున సర్కిల్,బెంగళూరు బస్టాండ్, టౌన్ బ్యాంక్ సర్కిల్,చిత్తూరు బస్టాండ్ సర్కిల్ మీదుగా కలెక్టరేట్ వరకు సాగింది.కలెక్టరేట్ వద్ద అన్ని యూనియన్లు సమావేశమై కేంద్ర ప్రభుత్వం కార్మికుల పొట్టకొట్టే లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాలను అణచివేసేందుకు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు.ఎన్నో ఏళ్లు పోరాడి కార్మికులు చట్టాలను సాధించుకుంటే,కార్పొరేట్ శక్తులైన అంబానీ, ఆదానీలకు దేశ సంపదను దోచిపెట్టేందుకు మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకుని కార్మికులను పణంగా పెడుతున్నారని ఆరోపించారు.ముఖ్యంగా ఉపాధి హామీ పథకంలో మార్పులు చేస్తూ కొత్త పేరుతో తీసుకొచ్చిన చట్టం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా ఉందని,వెంటనే కొత్త చట్టాన్ని రద్దుచేసిపాత చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఆశా కార్యకర్తలకు,అంగన్వాడీ వర్కర్స్, ట్రాన్స్ కో ఉద్యోగులను,మున్సిపల్ కార్మికులను పర్మనెంట్ చేయాలని,పనికి తగ్గ వేతనం ఇవ్వాలని, పనిగంటలుకుదించాలని,లేనిపోనిఒత్తిడి తగ్గించాలని కోరారు. మున్సిపల్ వర్కర్స్‌తో వెట్టిచాకిరి చేయించుకుంటూ సరైన జీతాలు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని వెంటనే మున్సిపల్ వర్కర్లకి జీతాలు పెంచాలన్నారు.మిడ్ డే మీల్స్ నిర్వాహకులు25 ఏళ్ళుగా పనిచేస్తుంటే సకాలంలో బిల్లులు ఇవ్వకుండా పెండింగులో పెడుతూ,వారి పొట్ట కొట్టేవిధంగా కొత్త కాంట్రాక్టర్లకు పనులు అప్పగించాలని చూస్తున్నారని ఆరోపించారు.ఇలా ఎన్నో కార్మికుల పొట్టకొట్టే చట్టాలను తీసుకొస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మికుల ద్రోహిగా మిగిలిపో తున్నారన్నారు.ఈకార్యక్రమంలోసిఐటియు నాయకులు రాజేశ్వరి,హరి శర్మ,మధురవాణి, గంగ, ప్రభాకర్ రెడ్డి,రామకృష్ణ, గోపాల్,నారాయణ, కదిరి అహ్మద్,వందల సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# శ్రీ మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలుకి అన్ని సిద్ధం....



**రాజంపేట మేజర్‌న్యూస్:** రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం లో గురువారం సబ్ కలెక్టర్ హెచ్ యస్. భావన ఐఏఎస్, మరియు ఏ ఎస్పీ మనోజ్ రాంనాథ్ హెగ్డే మీడియా తో మాట్లాడుతు. రాజంపేట నియోజకవర్గం మరియు మండలం లోని మహా పుణ్యక్షేత్రం అయినా హత్యారాలలో ఏడు రోజులు జరిగే శ్రీ మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలుకి అన్ని సిద్ధం చేసేమన్నారు. అలాగే హత్యరాలలో వెలసిన శ్రీ కామాక్షి సమేత త్రితేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు 11 తేది నుండి 17 వ తేది వరకు అంగరంగ వైభోవంగా జరుగుతాయని, బ్రహోత్సవంలో ఎలాంటి అల్లర్లు జరగకుండా పక్కడ్బెందిగా పోలీసులను బందోబస్తు పెట్టెమని, ట్రాపిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నమన్నారు. ఆలాగే బ్రహ్మోత్సవంలో మద్యం త్రాగిన, గంజాయి బ్యాచ్ పై మా పోలీసుల కన్ను ఉంటుందని, డ్రోన్ కెమెరాలు మరియు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేమన్నారు. ఆలాగే 16 తేది స్వామి వారి కళ్యాణం మరియు 17 వ తేది రదోత్సవం జరుగుతాయన్నారు.జిల్లా దేవధాయ అధికారి విశనాథ్ మాట్లాడుతు హత్యరాలలో 11 వ తేది నుండి 17 వ తేది వరకు ఏడు రోజులు జరుగుతున్న బ్రహ్మోత్సవంలో భక్తులకు మంచినీళ్ల సౌకర్యం మరియు భక్తుల క్యూ ని ఎలాంటి తోపు లాటలు జరగకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేస్తున్నామని, అలాగే భక్తులకు దర్శనం టికెట్లు ఉచితంగా మరియు వందరుపాయులు పెడుతున్నమన్నారు. స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభోవంగా జరుతామన్నారు.ఈ కార్యక్రమంలో దేవధాయ ఈఓ సురేష్ కుమార్ రెడ్డి పోలీసులు పాల్గొన్నారు.

# ప్రజలే పాలకులని, వారి సమస్యలను పరిష్కరించే సేవకులమే

బద్వేల్ టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి



**బికోడూర్ మేజర్‌న్యూస్ :**
ప్రజలే పాలకులని వారి సమస్యలను విని పరిష్కరించే సేవకులమే అనిబద్వేల్ టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి తెలి పారు.బి.కోడూరు మండల తహశీల్దార్ కారా ్యలయం వద్ద నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బద్వేల్ నియో జకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ రితేష్ రెడ్డి పాల్గొని, ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ప్రజలే పాలకులని, వారి సమస్యలను వినడం మరియు సత్వర పరిష్కారం చూపడమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా భూ సమస్యలు, రేషన్ కార్డులు, పెన్షన్ల వంటి వివిధ మౌలిక అంశాలపై ప్రజలు సమర్పించిన ప్రతి ఫిర్యాదును అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా త్వరితగతిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత 20 నెలలుగా పెండింగ్‌లో ఉన్న పనులతో పాటు, గ్రామాల అభివృద్ధి కోసం రూ. 3.5 కోట్ల నిధు లతో కొత్త పనులను చేపడుతున్నామని, సుమారు 30 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ మరియు భూ సమస్యలనుక్షేత్రస్థాయిలోపరిష్కరించి బాధితు లకు భరోసా కల్పిస్తు న్నామని వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బొజ్జ రోశన్న ,ఆర్డీవోశ్రీ చంద్ర మోహన్ , ఇతర ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించండి

– గిరిజన సంక్షేమశాఖ మంత్రికి మనోహర్ నాయక్ విజ్ఞప్తి



**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించాలని రాష్ట్ర సచివాలయంలో గిరిజన సంక్షేమశాఖ మరియు శిశు స్త్రీసంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లె నియోజకవర్గం, పెద్ద మండ్యం మండలానికి చెందిన ఎస్టీ సెల్ కార్యదర్శి మరియు ఏవీఎస్ ,ఏపీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బుక్కే మనోహర్ నాయక్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మనోహర్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమ,అభివృద్ధి కోసం తాను చేసిన సేవలను మంత్రికి వివరించారు. అదే విధంగా వైసీపీ ప్రభుత్వంలో గిరిజనులపైన జరిగిన దౌర్జన్యాలను అడ్డుకొని అండగా నిలవడం జరిగిందన్నారు.గత శాసనసభ ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం రాష్ట్రస్థాయిలో గిరిజనులను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు శాయశక్తులా కృషి చేశామని తన బయోడేటాని సమర్పించానన్నారు.దీనిపై మంత్రి మాట్లాడుతూ పార్టీకి సేవ చేసిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు.టిడిపిలో బడుగు,బలహీన,వెనుకబడిన వర్గాలకు పెద్దపేట వేయడంజరుగుతోందన్నారు.గిరిజన విభాగాన్ని బలోపేతం చేయడానికి కృషి చేసిన వారి పేర్లను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని ఆమె హామీ ఇచ్చారు.

# మరకతలింగంకు మృత్యుంజయ హోమం నిర్వహిస్తున్న చెన్నం శెట్టి చంద్రకళ రాజేష్ దంపతులు

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా రైల్వేకోడూరు మండలం స్థానిక బుడగుంటపల్లిలోని శ్రీ నడివీధి నీలకంఠేశ్వర స్వామి దేవస్థానము నందు మహాశివరాత్రిరోజున స్వామివారికి మహామృత్యుంజయ హోమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని చెన్నం శెట్టి చంద్రకళ రాజేష్‌దంపతులుతెలిపారు. ఈ హోమానికి చుట్టుపక్క ప్రజలు తరలిరావాలని కోరారు అనంతరం భోజన కార్యక్రమం కూడా ఏర్పాటు చేయడం జరిగినది.





## అఖిల భారత రెడ్డి సంఘంలో పలువురు నియామకాలు..

- బనగానపల్లె నియోజకవర్గం అధ్యక్షులు గామెట్టు జగదీశ్వర్ రెడ్డి
- బనగానపల్లె నియోజకవర్గంరైతు విభాగం అధ్యక్షులుగా శీల చంద్రశేఖర్ రెడ్డి
- బేతంచర్ల మండల రైతు విభాగం అధ్యక్షులుగా ఓబులాపురం పరమేశ్వర్ రెడ్డి
- మైలవరం మండల అధ్యక్షులుగా దేశం రామలింగేశ్వర రెడ్డి
- ఏబిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** అఖిల భారత రెడ్డి సంఘంలో పలువురిని నియమించినట్లు అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ అఖిల భారత రెడ్డి సంఘంలో పలువురిని నియమించి వారికి నియామక పత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు.నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం అధ్యక్షులుగా మెట్టు జగదీశ్వర్ రెడ్డి, నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులుగా శీల చంద్రశేఖర్ రెడ్డి, నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం రైతు విభాగం అధ్యక్షులుగా ఓబులం పరమేశ్వర్ రెడ్డి, వైయస్సార్ కడప జిల్లా మైలవరం మండల అధ్యక్షులుగా దేశం రామలింగేశ్వర రెడ్డి లను నియమించినట్లు జగన్మోహన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ వివిధ పదవులు పొందిన వారికి అఖిల భారత రెడ్డి సంఘం తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

తమ నాయకత్వంలోరాష్టంలో రెడ్డి యువత, మహిళాలు ఐక్యంగా ముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నామని తెలిపారు.

రెడ్డి సమాజం ఐక్యమే మన బలం మన సేవా ప్రయాణం విజయవంతం కావాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నానని తెలిపారు.పదవులు పొందిన వారు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో పదవులు ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతలరెడ్డి, రాష్ట్ర రైతులువిభాగం ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి, రాష్ట్ర, జిల్లాల, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యాహక్కు చట్టం కింద 1వ తరగతి ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలి

### - మండల విద్యాశాఖ అధికారి గంగిరెడ్డి



చెన్నూరు మేజర్ న్యూస్:విద్యాహక్కు చట్టం--2009 సెక్షన్ 12(1)(సి) ప్రకారం ప్రైవేట్ అన్ఎయిడెడ్ పాఠశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి గాను 1వ తరగతి ప్రవేశాల కోసం ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలని చెన్నూరు మండల విద్యాశాఖ అధికారి గంగిరెడ్డి తెలిపారు. దరఖాస్తులు ఫిబ్రవరి 20 నుండి మార్చి 10 వరకు స్వీకరించబడతాయని మార్చి 25న లాటరీ ఫలితాలు ప్రకటిస్తారని చెప్పారు.ఎంపికైన విద్యార్థుల ప్రవేశాలను పాఠశాలలు ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 23 వరకు నిర్ధారిస్తాయని తెలిపారు.ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న పిల్లలు, అనాథలు,హెచ్ఐవీ బాధితులు, దివ్యాంగులు,ఎస్సీ,ఎస్టీ వర్గాల పిల్లలు అర్హులని పేర్కొన్నారు. అలాగే ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లలు కూడా అర్హులని తెలిపారు.తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,20,000 లోపు,పట్టణ ప్రాంతాల్లో రూ.1,44,000 లోపు ఉన్న కుటుంబాల పిల్లలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సెంట్రల్ సిలబస్ పాఠశాలల్లో ప్రవేశానికి 02-04-2020 నుండి 31-03-2021 మధ్య జన్మించి 5 సంవత్సరాలు నిండిన పిల్లలు అర్హులు.రాష్ట్ర సిలబస్ పాఠశాలలకు 02-06-2020 నుండి 31-05-2021 మధ్య జన్మించి 5 సంవత్సరాలు నిండిన పిల్లలు అర్హులని తెలిపారు. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ, స్టేట్ సిలబస్ బోధిస్తున్న అన్ని ప్రైవేట్ అన్ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు చెప్పారు.దరఖాస్తులను www.cse.ap.gov.in? వెబ్‌సైట్ ద్వారా లేదా గ్రామ సచివాలయం,మండల విద్యాశాఖ కార్యాలయం,మీ సేవ కేంద్రాల్లో సమర్పించవచ్చన్నారు.దరఖాస్తు సమయంలో ఓటర్ ఐడి,రేషన్ కార్డు,పాస్‌పోర్టు, భూమి యాజమాన్య పత్రం,ఉపాధి హామీ జాబ్ కార్డు,డ్రైవింగ్ లైసెన్స్, విద్యుత్ బిల్లు,గ్యాస్ కనెక్షన్ వంటి చిరునామా ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తుదారులు వినియోగంలో ఉన్న మొబైల్ నంబర్‌ను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.

## జాతీయ సార్వత్రిక సమ్మెకు సంఘీభావంగా జిల్లా జేఏసీ, ఎన్జీజివో అసోసియేషన్

### - జిల్లా ఎన్జీజివో అధ్యక్షులు శ్రీ. బి.శ్రీనివాసులు





**పులివెందుల మేజర్ న్యూస్:** అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ూ×ూ+జుఖీ) వారి పిలుపు మేరకు ఏపీ ఎన్జీజివో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ. ఏ.విద్యాసాగర్ గారు మరియు రాష్ట్ర జనరల్ సెక్రటరీ శ్రీ. డి.వి.రమణ గారు ఆదేశాల మేరకు కడప జిల్లా జేఏసీ, ఎన్జీజివో అసోసియేషన్ జిల్లా ఎన్జీజివో అధ్యక్షులు శ్రీ. బి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ూ×ూ+జుఖీ వారు నిర్వహిస్తున్న జాతీయ సార్వత్రిక సమ్మెకు మద్దతుగా కడప కలెక్టరేట్ ఎదుట భోజన విరామ సమయం నందు నిరసన కార్యక్రమం చేపట్టడమైనది. ఈ కార్యక్రమములో ఈ జిల్లా ఎన్జీజివో అధ్యక్షులు శ్రీ. బి.శ్రీనివాసులు మాట్లాడుతూ జేఏసీ నాయకులు మరియు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అని ఈ నిరసన ప్రదర్శన కార్యక్రమం ద్వారా కింద పేర్కొనబడిన ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరిగినది.కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు. వెంటనే వేతన సవరణ అమలు.ూఖీ=ఱూ చట్టం రద్దు. పెండింగ్ బకాయిల చెల్లింపు. కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ. పెన్షనర్లకు అదనపు క్వాంటమ్ అమలు. పి ఎస్ యు లు డ సొసైటీలలోని ఉద్యోగులకు 62 సంవత్సరాలకు పదవీ విరమణ. జూా ఉద్యోగుల కోసం.మెమో 57 అమలు చెయ్యాలి అని శ్రీ.బి.శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమములో ఎన్జీజివో జిల్లా సెక్రటరీ నిత్యపూజయ్య. కోశాధికారి శ్రీనివాసులు జిల్లా సహాయ అధ్యక్షులు తిమ్మారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సిద్దయ్య, బాలపుల్లయ్య, దస్తగిరి. లక్ష్మీదేవి జాయింట్ సెక్రటరీ లు పద్మనాబాయ్య, రాజశేఖర్, శ్రీను, హీరోమియా, సుహాసిని కుమారి బిల్డింగ్ సోసైటీ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, సిటీ ప్రెసిడెంట్ చిన్నయ్య పెంక్షన్ అసోసియేషన్ సెక్రటరీ రామూర్తి నాయుడు, డ్రైవర్ సంఘం అధ్యక్షులు కొండయ్య నాల్గొవ తరగతి అధ్యక్షులు కాటమయ్య ఎస్ టి యు నాయకులు ఇలియాస్ ఐటిఐ స్టేట్ సెక్రటరీ రత్నరాజు జిల్లా పరిషత్ ఉద్యగుల సంఘ అధ్యక్షులు రాంమోహన్ రెడ్డి ఉఉద్యోగుల పాల్గొన్నారు.

## కార్పొరేట్ల లాభాలు తప్ప కార్మికుల బాధలు పట్టని మోడీ సర్కార్

### - కార్మికరైతు, వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కారంచకపోతే మోడీ పతనం తప్పదు

### - దేశవ్యాప్త సమ్మెలో మెడకు తాళ్ళు బిగించుకుని మైదుకూరులో వినూత్న ర్యాలీ



మైదుకూరు మేజర్ న్యూస్: మైదుకూరులో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంకాలమ్మ గుడి నుండి అంబేద్కర్ విగ్రహం వరకుర్యాలీ నిర్వాహించారు. ముందుగా మోడీ తీసుకువచ్చిన లేబర్ కొడ్స్ వల్ల కార్మికులకు ఉరితాళ్ళు తప్పవు అన్నట్లు మెడకు తాళ్లు బిగించుకుని, ప్లే కార్డ్స్ చేతపట్టి వినూత్న ర్యాలిగ అంబేద్కర్ విగ్రహం చేరుకొని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మెను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జి.శివకుమార్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పడిన 12 సంవత్సరాల కాలంలో దేశం తిరో గమనం వైపు నడుస్తుందని అందుకు ఉదాహరణ రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు, కార్మికులు, విద్యార్థులు రోడ్డు మీదకి రావటమేనని వారన్నారు. దేశంలో మోడీ నాయకత్వంలో బడాబడా కార్పొరేట్ శక్తులు బాగుపడ్డాయని కార్మిక వర్గాన్ని నడి రోడ్డు మీద నిలబెట్టిందని వారు ఆవేదన వెళ్ళగక్కారు స్వాతంత్రానికి ముందు తరువాత అనేక పోరాటాలు త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్ధాక్షిణంగ నిర్వీర్యం చేసి వాటి స్థానంలో నాలుగు కొత్త లేబర్ కోడ్స్ తీసుకురావటం దుర్మార్గమని కేవలము ఆదాని, అంబానీ మెప్పు కోసమే కార్మిక వర్గాన్ని కేంద్ర ప్రభుత్వం నాశనం చేస్తుందని వారు దుయ్యబట్టారు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని దాని లక్ష్యాలను తుంగలో తొక్కి దాని స్థానంలో జిరాంజి పతకం అంటూ గ్రామీణ వ్యవసాయ కార్మికులకు ఉపాధి లేకుండా వలసలను పెంచేవిధంగా మోడీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అన్యాయమని యధాతంగా జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా బలుక్కొని స్కీమ్ వర్కర్లను మున్సిపల్ కార్మికులను అసంఘటితరంగ కార్మికులను వ్యవసాయ కూలీలను వారి జీవితాలతో ఆటలాడుతున్నారని వారి రక్తాన్ని జలగల్లా పిప్పి పీల్చి ఆదాని అంబానీల డబ్బు దాహన్ని తీర్చటమే పనిగ మోడీ ప్రభుత్వం చేస్తుందని వారు విమర్శించ్చారు. దేశవ్యాప్త సమ్మెతో నైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, అంగన్వాడి యూనియన్ నాయకురాలు భారతి, లక్ష్మీదేవి, రామ తులసి అంజనమ్మ. మున్సిపల్ నాయకులు ఓబులేసు,లక్ష్మయ్య ఆవాజ్ జిల్లా ఉపాధ్యక్షులు షరీఫ్ డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు నరసింహ, రాహుల్, రాజశేఖర్, అభినయ్, మండల నాయకులు రవి, జహంగీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సమ్మె జయప్రదం

### - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భైరవప్రసాద్




పోరుమామిళ్ల మేజర్ న్యూస్. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం పోరుమామిళ్లలోని పంచాయతీ ఆఫీసు నుండి పురవీధుల మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు పలు నినాదాలతో ర్యాలీగా వెళ్లారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భైరప్రసాద్ మాట్లాడుతూ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ నల్ల లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనాలు కల్పించాలని, భవన నిర్మాణం, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంకారం కనీస వేతనాలు పెంచాలని నినాదాలతో తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగులు జ్యోతిమ్మ, సుధా లావణ్య అంజనమ్మ రమాదేవి మస్తాన్ రామచంద్రయ్య కాజాభీ శ్రీదేవి సోమయ్య ప్రకాశం మేకల బాల వీరయ్య చిన్న గురయ్య రామకృష్ణ రవి ఆలీభాష గోవిందు మేరీ బేబీ ఓబులమ్మ, వరలక్ష్మి వీరభద్రుడు ఉపాధి మేటీలు మస్తాన్ గౌసియాబేగం రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రొద్దుటూరులో మన్ కీ బాత్‌పై అవగాహన

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పట్టణంలోని బీజేపీ పట్టణ అధ్యక్షుడు పాలెం రెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ కోనేటి ప్రదీప్ రెడ్డి సమక్షంలో స్థానిక బిజెపి అర్బన్ 2 కార్యాలయంలో మన్ కీ బాత్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, మార్క్ఫెయిడ్ డైరెక్టర్, రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు జంగిటి సుబ్బారెడ్డి ఈ మన్ కీ బాత్ పై అవగాహనా కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మనస్సులోని మాట ప్రారంభం చేసి, దిగ్విజయంగా 130 ఎపిసోడ్స్ కొనసాగించిన విషయం మనకు తెలిసిందే. ఈ మన్ కీ బాత్ ప్రసారాలను ప్రభుత్వ కార్యాలయ్యాల్లో, ప్రభుత్వ పాఠశాల, కళాశాల్లో మరియు అనుకూల జన సంచార స్థలాల్లో ఏర్పాట్లు చేయాలనీ, అలాగే ఈ కార్యక్రమంలో దేశంలో కొనసాగుతున్న దేశ అభివృద్ధి పనులు, రక్షణ, ఆరోగ్యం, విద్య, ఏఐ, వ్యవసాయం మొదలు వాటి పై వివరించారు. ప్రజలకు తమ వంతు సేవలు చేస్తున్న మహోన్నత వ్యక్తుల గురుంచి, గిరిజన వ్యవస్థ, అరకు కాఫీ, కొండపల్లి కొయ్యబొమ్మలు ఉత్పత్తుల గురుంచి కార్యకర్తలకు, నాయకులకు, బూత్ కార్యకర్తలకు, శక్తి కేంద్ర ప్రముఖులు, పదాధికారులకు విశధీకారించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ప్రెసిడెంట్ భీరం సుబ్బారెడ్డి , గౌరీశంకర్ , పట్టణ అధ్యక్షుడు అర్బన్ -1 వంకదారి నరేంద్ర , మూళ్ళ అస్మద్ , గోపిరెడ్డి మురళి రెడ్డి , గురు ప్రసాద్ , రవి , పాలెం గురు రాజేష్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు గ్రామపంచాయతీ నందు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు - 2026



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మండలంలోని ప్రొద్దుటూరు గ్రామపంచాయతీ నందు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు - 2026 కార్యక్రమం బ్యాంకు ప్రతినిధులతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లీడు డిస్ట్రిక్ట్ మేనేజరు కెనరా బ్యాంకు జనార్ధన్, ఆర్ఎస్ఈటిఐ డైరెక్టర్ ఆరిఫ్, మరియు డిఆర్డిఏ ఏ .పి.యం రమణ, హాజరు అయ్యారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజరు జనార్ధనం మాట్లాడుతూ ఈ కేవైసీ మరియు సికేవైసీ గురించి మరియు దాని ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ గోవర్ధన్ మాట్లాడుతూ మ్యూల్ అకౌంట్స్ మరియు సైబర్ ఫ్రాడ్స్ గురించి వివరించారు. డిఆర్డిఏ ఏ .పి.యం జనసురక్ష స్కీమ్ ల గురించి తెలిపారు. ఈ సమావేశానికి బ్యాంకు ప్రతినిధులు , విడ్స్ కౌన్సిలర్స్ వంశీ కృష్ణ , బాలరాజు పాల్గొన్నారు.

## నేడు రష్యా ఇస్కాన్ బృందంతో మహానగర సంకీర్తన




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: రష్యాకు చెందిన ఇస్కాన్ బృందం ఆధ్వర్యంలో శుక్రవారం మహానగర సంకీర్తన నిర్వహించనున్నట్లు ఇస్కాన్ ప్రతినిధి వసుమన వెంకటేశ్ దాసు తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రష్యాకు చెందిన శ్రీల భక్తి రత్నాకర్ అంబరీష్ తో పాటు 60 మంది రష్యా ఇస్కాన్ ప్రతినిధులు ఈ మహానగర సంకీర్తనలో పాల్గొంటారని తెలిపారు. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు మైదుకూరు రోడ్డులోని ఆర్టీసీ బస్టాండు వద్ద నుంచి ఈ సంకీర్తన ప్రారంభమవుతుందని కొర్రపాడు రోడ్డులోని ఇస్కాన్ మందిరం వరకు జరుగుతుందన్నారు. సాయంత్రం 6.30 గంటలకు గౌరహారతి, 7గంటలకు శ్రీ చైతన్య భాగవతం. ప్రవచనాలు, అనంతరం మహాప్రసాద వినియోగం ఉంటుందన్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో యుధిష్ఠ గోవిందదాసు పాల్గొన్నారు.

# బానిసలుగా మార్చే లేబర్ కోడ్లు రద్దు చేయాలని సమ్మె : సిఐటీయు




రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : తిరుపతి జిల్లా, రైల్వే కోడూరులో గురువారం జాతీయ కార్మిక సంఘాల, సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా, సిఐటియు ఆధ్వర్యంలో, స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ నుండి, టోల్గేట్ మీదుగా, పాత బస్టాండ్ వరకు, భారీ సంఖ్యలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, హేమలత గారు, అన్నమయ్య జిల్లా, సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఏపీ అంగన్వాడీ యూనియన్ సిఐటియు అనుబంధం, జిల్లా అధ్యక్షురాలు, ఎస్ శ్రీలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,పంది కాళ్ళ మణి, కార్మికులను దేశించి మాట్లాడుతూ, స్వాతంత్రము ముందు పోరాడ సాధించుకున్న కార్మిక చట్టాలని, కేంద్రంలో బిజెపి, ప్రభుత్వం ప్రధాని మోడీ, బీహార్ ఎన్నికల్లో తర్వాత, 29 చట్టాలను, రద్దుచేసి, నాలుగు లేబర్ కోడులు, దుర్మార్గంగా తెచ్చారన్నారు.ఇవి కార్మికులను బానిసలుగా మారుస్తాయి అన్నారు.కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కేవలం కార్మిక వ్యతిరేకమైనవి మాత్రమే కావని, కార్మికులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చేవి అని విమర్శించారు. ఇపిఎఫ్, ఇఎస్ఐ, పెన్షన్, గ్రాడ్యుటీ,వంటి సామాజిక భద్రతా పథకాలను కేంద్రం బలహీన పర్చడం ద్వారా పదవీ విరమణ చేసిన, అనారోగ్య కార్మికులు తమను తాము రక్షించుకోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు . త్యాగాలతో కార్మికుల పోరాడి, సాధించిన ఎనిమిది గంటల పని 12 గంటలకు పెంచడం, కార్మికులను దోపిడీ చేయడం అన్నారు. కనీస వేతనాలు పెరగకపోగా,పని గంటల పెంపు వల్ల, జీతాలు తగ్గిపోతాయన్నారు.ఇది అంతర్జాతీయ కార్మిక ప్రమాణాలను ఉల్లంఘించడమేని విమర్శించారు. ప్రైవేటీకరణ ఆపాలన్నారు. రైతులకు పండిన పంటలకు, గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. కేంద్రంలో బిజెపి, ప్రజలకు ఎన్నికల వాగ్దానాలు, అమలు చేయకపోగా, కార్మిక కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలములు చేస్తుందన్నారు. సిపిఎం అధికారంలో ఉన్న కేరళలో, లేబర్ కో డులు అమలు చేయమని, అసెంబ్లీ తీర్మానం చేసిందన్నారు. దేశంలో పేదరికం లేని రాష్ట్రంగా ప్రకటించిందన్నారు. దేశంలో మొదటి స్థానం సంపూర్ణ అక్షరాస్యత సాధించిందన్నారు. ఇది ఎర్రజెండాకే సాధ్యమన్నారు. కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు, వ్యతిరేక చట్టాలు పార్లమెంట్లో ప్రవేశపెట్టగా, టిడిపి, జనసేన గతంలో వైసిపి, మద్దతిచ్చాయన్నారు. ఇవి కార్పొరేట్ దోపిడీకి ఉపయోగపడే పెట్టుబడుదారి పార్టీలని విమర్శించారు. లాభంలో ఉండే, ఎల్ఐసి, 100%, ప్రైవేటు పెట్టుబడులకు, అనుమతించడం, దుర్మార్గం అన్నారు.ఈ సమ్మె కేవలం వేతనాల పెంపు కోసం జరిగే పోరాటం కాదని, దేశాన్ని రక్షించడానికి, కార్మికుల గౌరవాన్ని పునరుద్ధరించడానికి జరిగే పోరాటమని చెప్పారు. ఇది ప్రారంభం మాత్రమేనని, భవిష్యత్తులో కార్మికులు కర్షకులు హక్కుల కోసం ఐక్యంగా సుజాత, పుల్లంపేట, మండల కన్వీనర్, రోజా, అంగనవాడి,కోడూరు ప్రాజెక్టు అధ్యక్షురాలు, రమాదేవి, పద్మ, శిరీష, దుర్గా, వెన్నెల, కుమారి, ఈశ్వరమ్మ, సుజాత, నిర్మల,మైథిలి, చెంచులక్ష్మి, శాంతి, లీలావతి, కౌసల్య. మనేమ్మ, బిబి, వాణి, అన్నపూర్ణ, వసంత, చంద్రకళ, దేవి, వివోఏ, ఆనిమేటర్స్ యూనియన్ నాయకులు, నగరపాటి, ఆనందు, పివి రమణ, సునీత,అమరావతి, రోజా, మౌనిక,రంగారెడ్డి, ప్రసన్న, యునైటెడ్ఎలక్ట్రిసిటీ రెగ్యులర్ కాంట్రాక్ట్ యూనియన్ నాయకులు, సుబ్రమణ్యం, రమేష్, వెంకటరమణ, నారాయణ,రాజు, కుమార్, శివారెడ్డి, అంకయ్య, వీఆర్ఏ, సంఘం జిల్లా కార్యదర్శి కొరముట్ల సుధాకర్, జిల్లా అధ్యక్షులు, మోడీ ప్రసాద్, తిరుపాల్,బాల, నాగరాజు, పద్మాకర్, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు, బండారు. రాజశేఖర్, కేశవులు, ఆటో యూనియన్ నాయకులు, మల్లీ, బాబు, మురళి , కెవిపిఎస్, జిల్లా కన్వీనర్, ఓబిలి పెంచలయ్య.రైతు సంఘం నాయకులు,హరి, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు, నరసింహులు,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు, ఎస్.లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన జడ్పి సిఇఒ

నందలూరు మేజర్ న్యూస్:మండలంలో కడప జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి సి. ఓబులమ్మ రూర్బన్ ఫతకం క్రింద మంజూరు నిధులుతో పూర్తయిన పనుల పురోగతి నీ ఆమె పరిశీలించారు. నందలూరు పంచాయితీ పరిధిలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ నిధులతో నిర్మించిన పార్కు మరియు షెడ్ లను వారి వినియోగం, నిర్వహణ పై సంభందిత అధికారులకు తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే చెన్నయ్య గారిపల్లి, కొత్త చాపులవారి పల్లి, వై. సి. పల్లి, ఎల్లమరాజు పల్లి, ఎస్. టి కాలనీ ల నందు త్రాగు నీటి సమస్య పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన బోర్ పైపు లైన్ల స్టల ప్రిషిలున చేసి సరఫరా సక్రమంగా జరుగుతుందో లేదో అని సమీక్షించారు. ప్రజలకు నిరంతర నీటి సరఫలో ఏటువంటి ఆటంకాలు ఉండకూడని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ప్రభుత్వ నిధులు సక్రమంగా ఉపయోగించాలని అన్నారు .గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టుతున్న కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్ష లాభం చేకూరేలా అమలు కావాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె. ఆర్. ఎం. ప్రసాద్, డిప్యూటీ ఎంపిడిఓ మాల్యాద్రి, రాజంపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్. డబ్ల్యూ. ఎస్) విజయ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట రమణ, మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శులు , సిబ్బంది పాల్గొన్నారు.



## పెళ్లిళ్లకు నేటి నుండి శుభముహూర్తాలు వచ్చేసాయి



లింగాల మేజర్ న్యూస్: పంచాంగ శాస్త్రవేత్త రామ్ కు మార్ వర్మ మాట్లాడుతూ గత మూడు మాసాల నుండి అన గా నవంబర్ 28 వ తేదీనుండి ఫిబ్రవరి 12వ తేదీ వరకు శుక్ర పాడ్యమి కారణంగా ఎలాంటి శుభకార్యాలు ఆచరించలేదు ఈనెల 12వ తేదీన శుక్ర పాడ్యమి ముగుస్తుండడంచే శుభకార్యాలు ప్రారంభం అవుతున్నందున వస్త్ర దుకాణాలు కిరాణా మరియు బంగారు అంగళ్లు కలకలాడుతున్నాయి. గత మూడు మాసాల నుండి ఎలాంటి శుభకార్యాలు గృహప్రవేశాలు నామకరణాలు శంకుస్థాపనాలు వివాహాలు లేనందున వ్యాపారాలన్నీ బాగా తగ్గాయని పూలు పండ్లు దుకాణాలు కూడా తగ్గుముఖం పట్టాయని పురోహితులు మంగళ వాయిద్య కారులు అందరూ శుభకార్యాలు ఎప్పుడు ప్రారంభమవుతాయని ఎదురుచూస్తున్నందున శుభకార్యాలు వచ్చాయి. ఫిబ్రవరి మార్చి ఏప్రిల్ మే జూన్ వరకు శుభముహూర్తాలు ఉన్నట్టు రామ్ కుమార్ తెలిపారు.



## ఆటో డ్రైవర్ల సమస్యలకు పరిష్కారం చూపండి..

### – ఆటో యూనియన్ నాయకులు రఫీ

ములకలచెరువు, మేజర్ న్యూస్ :ములకలచెరువు మండల కేంద్రంలోని గురువారం టమోటా మార్కెట్ యార్డులో ఆటో డ్రైవర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం భగత్ సింగ్ ఆటో యూనియన్ నాయకులు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం గుర్తించి, వాటిని పరిష్కరించాలని తెలిపారు. . రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకొని ఆటోలకు రూటు టాక్స్ తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులు నెలలో పది సార్లు జరిమానాలు విధిస్తూ ఇబ్బందులు పెడుతున్నారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, యూనిఫామ్, రోడ్డు నిబంధనలు పాటించాలని తెలిపారు. లైసెన్స్ లో లేని డ్రైవర్లు వెంటనే లైసెన్స్ పొందాలని తెలిపారు. ఈ సమావేశంలో అంబేద్కర్ ఆటో యూనియన్ నాయకులు బయన్న,ఖాదర్ బాషా, కదిరి రోడ్డు అధ్యక్షుడు కే.మహబూబ్ బాషా, సెక్రెటరీ మస్తాన్,ఉపాధ్యక్షులు సయ్యద్ భాష, ఖాసీం బాషా, కార్యదర్శులు చాంద్ భాషా రియాజ్, మధు, నవాజ్ ఖాన్ మహేష్ ఇలియాజ్, రియాజ్, రమణ,శేఖర్, నవీన్, ఆది,శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

## పండుగ పేరుతో హోలీకి డబ్బులు వసూలు చేయకుండా అరికట్టాలి..

### – జిపిఎస్ నాయకులు మూడే ప్రసాద్ నాయక్



ములకలచెరువు, మేజర్ న్యూస్ :ములకలచెరువు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశులకు జిపిఎస్ రాయలసీమ అధ్యక్షుడు మూడే ప్రసాద్ నాయక్ హోలీ పండుగ పేరుతో కొంతమంది బంజారా మహిళలు బస్టాండు, రైల్వే స్టేషన్, రోడ్లపై వెళ్తున్న వారి వద్ద బలవంతంగా డబ్బులు వసూలు చేస్తూ ఇబ్బందులు పెడుతున్న వారిని చట్ట పరంగా చర్యలు తీసుకొని, అలాంటి సంప్రదాయాన్ని అరికట్టాలని సీఐ కి వినతి పత్రాన్ని అందజేశారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎంతో గౌరవంగా ఉన్నత హోదాలో పనిచేస్తున్న బంజారా కమ్యూనిటీ కి చెందిన ఉద్యోగులు,విద్యార్థులు మరియు నాయకులు తలదించుకునే స్థాయికి దిగజారే విధంగా కొంతమంది తాండాలకు చెందిన మహిళలు ప్రతి సంవత్సరం హోలీ పండుగ పేరుతో బస్టాండ్లలో, రైల్వేస్టేషన్లో ప్రభుత్వ కార్యాలయాలలో మరియు బహిరంగ ప్రదేశాలలో తిరుగుతూ ప్రయాణికుల పట్ల, ప్రజల పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తూ హోలీ మామూలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. అలా ప్రజలను ఇబ్బందులు పెట్టి డబ్బులు వస్తువులు చేస్తున్న మహిళల పట్ల చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. తండాలలో మహిళలకు ఇలాంటి సాంప్రదాయాన్ని కొనసాగించకుండా కౌన్సిలింగ్ ఇవ్వాలని కోరారు. ఈయన వెంట కొర్ర సురేంద్ర నాయక్ తనకల్లు మండలం జిపిఎస్ నాయకులు శంకర్ నాయక్, తంబళ్లపల్లి గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## మా నివాసాలకు వెళ్లేందుకు దారి లేకుండా చేశారు

### – ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్,మునిసిపల్ కమిషనర్ న్యాయం చేయాలి

### – మొరపెట్టుకున్న 18,19 వార్డు ప్రజలు

మదనపల్లె,మేజర్ న్యూస్ : సుమారు 40 సంవత్సరాలుగా నివసిస్తున్న మా నివాసాలకు వెళ్లేందుకు దారి లేకుండా చేశారని 18,19 వార్డు పరిధిలో సైదాపేట,దక్నీపేట ప్రజలు మొరపెట్టుకున్నారు.గురువారం వారు తమ బాధలను మీడియాకు వివరించారు.వీరికి సంఘీభావం తెలిపిన మున్సిపల్ వైస్ చైర్మన్ నూర్ అజాం,కౌన్సిలర్ బీఏ ఖాజాలు మాట్లాడుతూ సుమారు 40 సంవత్సరాల క్రితం ఇక్కడ స్థలాలు విక్రయించిన వారు ఒకవైపు వారు ఐదు అడుగులు,మరోవైపు వారు ఐదు అడుగులు వదిలేవిధంగా నిర్ణయించారన్నారు.అయితే ఒకవైపు వారు 5 అడుగులు స్థలం వదిలి ఇళ్లను నిర్మించుకుని జీవనం సాగిస్తున్నారని,మరోవైపు కొనుగోలు చేసిన వారు తూర్పు,ఉత్తరం వైపున ఐదు అడుగులు స్థలం వదలకపోవడంతో సుమారు 40 కుటుంబాల చెందిన 200 మంది రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ఆ కుటుంబాలలో కొందరు దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్నారని వారిని ఆసుపత్రి తీసుకెళ్లే పరిస్థితి లేదన్నారు.ఈ దారి గుండానే మసీదు,మదర్సాలు వెళ్లాల్సి ఉందని అయితే దారి లేకపోవడంతో మదర్సాకు వెళ్లే విద్యార్థినులు,మసీదుకు వెళ్లాలంటే ముస్లిం సోదరులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తొందర్లోనే పవిత్రమైన రంజాన్ వక్కపొద్దులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇంటి గుణాదికి తీసిన గొయ్యిని



పూడ్చివేయాలన్నారు.ఇంతమంది ప్రజలను ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు.దీనిపై ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్లకు ఫిర్యాదు చేయగా వారు ప్రస్తుతం జరుగుతున్న పనిని నిలిపివేశారని,ఇందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని,మానవతా దృక్పథంతో దారి వదలాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యను ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్,మునిసిపల్ అధికారులు సత్వరమే పరిష్కరించాలని కోరారు. లేనియెడల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు లక్ష్మీదేవి,కుమారి,ముబీనా,ఇ మ్రాన్, శంషాద్, మున్నా,బాబు,ఖాదర్ వలి,అస్రఫ్,అహ్మద్ పాల్గొన్నారు.

## హిందూ ఆలయాలలో హలాల్ నిషేధం

## ప్రతి హిందూ తప్పనిసరి పాటించాలి

**లింగాల మేజర్ న్యూస్** ఆంధ్ర ప్రదేశ్ లో విశ్వహిందూ పరిషత్ కడప శాఖ తరపున కీలక ఉత్తేజ్ఘటన: రాష్ట్రంలోని గ్రామ దేవత ఆచార సంప్రదాయ స్థానాలు, శక్తి దేవితో సంబంధిత ఆలయాల ప్రాంగణాల్లో హలాల్ యాజమాన్యం లేదా హలాల్ గుర్తింపు ప్రకటనకు పూర్తిగా నిషేధం ఉంది.

ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ చట్టం–1987 (ూష్ 30 శీట 1987) నిబంధనలలో ప్రత్యేకంగా సెక్షన్ 23 (4)(అజ) ప్రకారం --– ఏ విధమైన హలాల్ ప్రమాణపత్రాలు, సైనేజీలు, గుర్తింపులు లేదా ప్రకటనలను ఆలయ ప్రాంగణాల్లో అమలు చేయడం నిషిద్ధం. దీన్ని ఉల్లంఘించిన వ్యక్తులు, సంఘాలు, మసూనీలు చట్టం మేరకు శిక్షార్హులకు చేర్పించబడతారు. చట్ట విరుద్ధ చర్యలకు అనుసరించి శిక్షలు ఇలా ఉన్నాయి. సెక్షన్ 23 (4)(బి), 23 (4)(సి), 23 (4)(డి) ప్రకారం నేరానికి అవవసరమైన శిక్షలు విధించబడతాయి.

అలానే సెక్షన్ 83, సెక్షన్ 86(2) ప్రకారం --- గుర్తించబడిన అప్చారాలపై కఠిన చర్యలు, ఐదు సంవత్సర్ల జైలు శిక్ష మరియు రూ.5,000/– జరిమానా వర్తింపజేయబడుతుంది.

పైగా, భారత క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (జతీూజ)–1973 ప్రకారం కూడా సంబంధిత శిక్షలు అమలు కాబడతాయి.

**విశ్వహిందూ పరిషత్ కడప ఈ మేరకు ప్రకటించింది.**

ప్రతి హిందూ బంధువు, శ్రోత, జనసమూహం ఈ చట్ట నిబంధనలను పూర్తిగా తెలుసుకోవాలి.మీ సమీప ఆళయ ప్రాంగణం దేవాలయం ఏ మండల పరిధిలో ఉంటుందో గుర్తించి ఆ మండల ఎండోమెంట్ అధికారి కు నేరుగా సంప్రదింపులు చేయాలి. ప్రతి ఆలయం వద్ద చట్ట




పత్రాలు, హెచ్చరిక బోర్డులు, నిషేధ నోటీసులు ప్రత్యేకంగా ఏర్పాటు చేయవలెను. ఈ విషయానికి సంబంధించి సమీప పోలీస్ స్టేషన్ కు కూడా సమాచారం అందజేయాలి.విశ్వహిందూ పరిషత్ ప్రకటించిన నినాదం స్పష్టంగా ఉంది. దేవాలయాల ఆచారాలు, సంప్రదాయాలు, పూజా విధానాలు శుద్ధమైనగా, సంప్రదాయ పరంగా నిర్వహించబడాలి. వెలుపల నుంచి వచ్చిన ఏ విదేశీ లేదా చారిత్రక సంప్రదాయానికి చెందిన గుర్తింపులు దేవాలయ ప్రాంగణాల్లో అమలు కాదని చట్టం నిర్దేశిస్తోంది.దఈ చర్య ద్వారా ఆలయాల సంస్థాగత పరిశుభ్రత, సంప్రదాయ హక్కులు, సామూహికీయ సమ్మానం పరిరక్షించే లక్ష్యంతో రాష్ట్రంలోని అన్ని మండలాల అధికారులకు, దేవాలయ కమిటీలకు, ప్రజాస్వామిక హక్కుల సంఘాలకు విజ్ఞప్తి చేయబడింది. మీరు కూడా మీ సమీప దేవాలయం ప్రాంగణంలో ఈ నిబంధన అమలు అవుతున్నదీ లేదో తనిఖీ చేసి, అవసరమైతే నియమిత అధికారులు వద్ద డాక్యుమెంటేషన్ చేపట్టి సరైన చర్యలు తీసుకోవచ్చు.

## గాయపడిన అమరనాథ్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** తిరుపతి, రాజంపేట డిఎఫ్ఓలతో చరవాణి ద్వారా మాట్లాడి ఎలుగుబంట్ల దాడిలో గాయపడ్డ వ్యక్తిని అటవి శాఖ ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయులు కోరారు. స్థానిక నియోజకవర్గంలోని ఓబుళవారిపల్లి మండలం బాలిరెడ్డిపల్లి గ్రామంలో



ఎలుగుబంట్ల దాడిలో గాయపడ్డ నాగేళ్ల అమరనాథ్ రెడ్డి తిరుపతి జిల్లా కరకంబాడి రోడ్ లో ఉన్న హీలియోస్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతుండగా గురువారం మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి లు హాస్పిటల్కి వెళ్లి వారిని పరామర్శించారు. ఈ



సందర్భంగా అమరనాథ్ రెడ్డికి చికిత్స అందిస్తున్న డాక్టర్లతో మాట్లాడి వారిని వీలైనంత తొందరగా కోలుకునే విధంగా మెరుగైన చికిత్స అందజేయాలని వారు సూచించారు. అలాగే అక్కడే ఉన్న వారి కుటుంబసభ్యులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు.